Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



శ్రీ వారాహి దేవి అమ్మ వారికి సారె సమర్పించిన మేకల తిరుమలరెడ్డి దంపతులు లోపలి పేజీలో

విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:55 | గురువారం | జూలై 03, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.14 | Issue No.55 | Thursday | 03 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ

స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం

అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు

విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి



# ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు

ప్రజాభూమిప్రతినిధి,కుప్పం:-

తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు.

కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాది లోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు.

"అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షే మం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు. 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు.

మిగతా 2లో

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

# రైతులకు అండగా నిలుస్తాం

-లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్ కల్యాణ్

-రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస

-కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని వ్యాఖ్య

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు.


రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.



## మాజీ ప్రధాని షేకహేసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

ఢాకా : కోర్టు ధిక్కరణ కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరునెలల జైలు శిక్ష పడింది. అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసిటి) ఆరునెలల శిక్ష విధించినట్లు స్థానిక మీడియా బుధవారం వెల్లడించింది. గతేడాది సోషల్‌మీడియాలో ప్రసారమైన షేకహేసీనా ఫోన్ సంభాషణను సమీక్షించిన తర్వాత, జస్టిస్ ఎం.డి.గోలం మోర్టుజా మొజుందర్ నేతృత్వంలోని ట్రిబ్యు నల్ -1 (ఐసిటి) కి చెందిన ముగ్గురు సభ్యుల కమిటీ ఈ ఉత్తర్వులను జారీ చేసిందని స్థానిక వార్తా పత్రిక నివేదించింది.

మిగతా 2లో



## స్వచ్ఛందంగానే రాజీనామా చేశా: ఐపీఎస్ సిద్ధార్థ్ కౌశల్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :

ఐపీఎస్ సిద్ధార్థ్ కౌశల్ తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆయనకు ఇంకా సర్వీస్ ఉండగానే రాజీనామా చేశారు. తాను వ్యక్తిగత కారణాలతో స్వచ్ఛందంగా ఐపీఎస్‌కు రాజీనామా చేస్తున్నట్టు తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఇది నా వ్యక్తి గత నిర్ణయం, ఎటువంటి ఒత్తిడి లేదని ఆ య న తన లేఖలో స్పష్టం చేశారు.

మిగతా 2లో

# ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత ఉంది



ఉండవల్లి నివాసంలో 'షైనింగ్ టీచర్' ను ఘనంగా సత్కరించిన మంత్రి లోకేష్



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం

ఇకపై విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృష్టిపెడతాం

విద్యార్థిగా మారి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సలహాలు, సూచనలు స్వీకరణ

ప్రజాభూమిప్రతినిధి,ఉండవల్లిః

ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత ఉంది, విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తయ్యాయి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం, ఇకపై విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృషిసారిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం మారుమూల గిరిజన గ్రామం జేఎం తండా లోని ప్రభుత్వ

మిగతా 2లో



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి! సీఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు తమ సామాజిక బాధ్యతగా ఏడాదికి కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు సేవ చేయడం ద్వారా వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తాయని ఆయన అన్నారు. బుధవారం నాడు హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఏఐజీ (AIG) ఆసుపత్రి నూత న విభాగాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయనే అపోహను ప్రజల నుంచి తొలగించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల స్థలంలో రూ. 3 వేల కోట్ల వ్యయంతో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. అలాగే, నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. వీటితో పాటు వరంగల్, అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రులతో కలిపి వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్రంలో కొత్తగా 7 వేల పడకలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు. కార్పొరేట్ రంగంలో, విదేశాల్లో స్థిరపడిన వైద్యులు రాష్ట్రంలో సేవలు అందించాలనుకున్నా, అందుకు సరైన వేదిక లేదని ముఖ్యమంత్రి అన్నారు.

మిగతా 2లో



## జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ జైలు నుంచి విడుదలయ్యారు. ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన కేసులో నూజివీడు కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడంతో,

మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాలలో మరో వారం రోజులు వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :

తెలుగు రాష్ట్రాల్లో మరోసారి వర్షాలు దంచికొడుతున్నాయి. అయితే, ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు, మన్యం, ఏలూరు జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాలలో మరో వారం రోజులు మోస్తరు వానలు కురుస్తాయి. దక్షిణ ఝార్ఖండ్ మీద అల్పపీడనం బలహీనపడి ఉపరితల ఆవర్తనంగా కొనసాగుతోంది. మరోవైపు బికనీర్ నుంచి సెంట్రల్ ఇండియా మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి విస్తరించింది. వీటన్నింటి సానుకూలత వల్ల వారం రోజుల పాటు వానల ప్రభావం వుండనుంది. ఇక తీరం వెంబడి గంటకు 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. మత్స్యకారుల వేటను నిషేధించారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల భీభత్సం .. 51మంది మృతి



సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల భీభత్సం కొనసాగుతోంది. కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో సుమారు 51మంది మరణించారు. మరో 22 మంది గల్లంతైనట్లు అధికారులు బుధవారం ప్రకటించారు. జూన్ 20 నుండి జులై 1 వరకు జరిగిన నష్టాలకు సంబంధించిన నివేదికను హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ (ఎస్ఇఒసి) బుధవారం విడుదల చేసింది. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో పౌరులకు, పశువులకు, మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదిక తెలిపింది.

వరదలు ముంచెత్తడం, కొండచరియలు విరిగిపడటం, పిడు గులు వంటి కారణాలతో ఇప్పటివరకు 51మంది మరణించినట్లు వెల్లడించింది. గల్లంతైన వారి సంఖ్య 22గా ఉందని, మండి జిల్లాలో అత్యధికంగా పది మంది మరణించగా, 34 మంది తప్పిపోయారని ఎస్ఇఒసి పేర్కొంది.

మిగతా 2లో

ప్రజాభూమి

## స్వచ్ఛందంగానే రాజీనామా చేశా

మొదటిపేజీ తరువాయి

కొన్ని కథనాల్లో వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి అంటూ కొట్టిపారేశారు. తన రాజీనామాకు ఎలాంటి బలవంతం, వేధింపులు లేవని లేఖలో పేర్కొన్నారు. ఇక, తాను ఐఐఎం (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్) విద్యార్థిని. తనకు మంచి ఆఫర్ రావడంతో ఈ ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు సిద్ధార్థ్ కౌశల్ వివరణ ఇచ్చారు. కుటుంబ సభ్యులతో చర్చించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్.. తనకు సొంత రాష్ట్రంగా పరిగణిస్తానని చెప్పుకొచ్చారు.

s సిద్ధార్థ్ కౌశల్ తన జర్నీలో సహకరించిన ప్రభుత్వానికి, సహచరులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సమాజానికి కొత్త మార్గాల్లో సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర డీజీపీకి పంపినట్లు వెల్లడించారు. ఈయన గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్ జిల్లాల్లో ఎస్పీగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

# సంపాదకీయం

## ట్రంప్‌ను మస్క్ ఓడించగలడా?



అమెరికన్ రాజకీయాల్లో ప్రస్తుతం ట్రంప్ వర్సెస్ మస్క్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. ఎన్నికల ముందర ఈ ఇద్దరు మిత్రులు అధికారంలోకి వచ్చాక విభేదాలతో అగ్గి రాజేస్తున్నారు. వీరిద్దరి మధ్య సంబంధం, ఒకరిపై మరొకరి ప్రభావం, భవిష్యత్తులో రాజకీయాలపై వీరి పాత్ర ఎలా ఉండబోతోంది అనేది ఆసక్తికరంగా మారింది. ట్రంప్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు వ్యతిరేకంగా ప్రభుత్వం నుంచి వైదొలిగిన మస్క్.. ఆ బిల్లు ఆమోదం పొందితే ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికాలో కొత్త పార్టీ పెడుతానంటూ సంచలన ప్రకటన చేశార. దీంతో ఎలాన్ మస్క్ ప్రస్తుతం బలంగా ఉన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను అధ్యక్ష ఎన్నికల్లో ఓడించగలడా అనే అంశం హాట్ టాపిక్ గా మారింది.మస్క్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తాడా, చేస్తే గెలుస్తాడా అనే చర్చకు ముందు, అత్యంత కీలకమైన ఒక చట్టపరమైన వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఎలాన్ మస్క్ అమెరికా అధ్యక్ష పదవికి చట్టపరంగా అర్హుడు కాదు. అమెరికా రాజ్యాంగం ప్రకారం.. అధ్యక్ష పదవికి పోటీ చేసే వ్యక్తి "సహజ పౌరుడు"అయి ఉండాలి. అంటే అమెరికా భూభాగంలో జన్మించిన వ్యక్తి అయి ఉండాలి. మస్క్ దక్షిణాఫ్రికాలో జన్మించారు. ఈ నిబంధనను మార్చాలంటే రాజ్యాంగ సవరణ అవసరం.. అది అమలులోకి రావడం దాదాపు అసాధ్యం అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాబట్టి మస్క్ నేరుగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి ట్రంప్‌ను ఓడించే అవకాశం చట్టపరంగా లేదు. అధ్యక్ష పదవికి నేరుగా పోటీ చేయలేనప్పటికీ, మస్క్ అమెరికా రాజకీయాల్లో గణనీయమైన ప్రభావాన్ని చూపగలడు. మస్క్ యాజమాన్యంలోని ఎక్స్, రాజకీయ ప్రచారానికి, అభిప్రాయాలను ప్రభావితం చేయడానికి ఒక శక్తివంతమైన వేదిక. ఇది విస్తృతమైన శ్రోతలను కలిగి ఉంది, తద్వారా మస్క్ తన రాజకీయ అభిప్రాయాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లగలడు. మస్క్ తన ఆర్థిక బలాన్ని ఉపయోగించి రాజకీయ ప్రచార నిధులను (PACలు) ఏర్పాటు చేయడం లేదా మద్దతు ఇవ్వడం ద్వారా అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం చేయగలడు. మస్క్ ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్ష పరిశోధన, కృత్రిమ మేధస్సు వంటి రంగాలపై ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలడు. ఈ రంగాలలో ప్రభుత్వ జోక్యం లేదా ప్రోత్సాహం మస్క్ కంపెనీలకు లాభదాయకం కాబట్టి, అతను ఈ అంశాలపై తన ప్రభావాన్ని కొనసాగిస్తాడు. సిద్ధాంత పరంగా, హౌస్ స్పీకర్ వంటి కొన్ని పదవులకు పౌర సత్వం అవసరం లేదు. అయితే, ఇవి కేవలం సిద్ధాంత స్థాయి లోనే ఉంటాయి, వాస్తవ రాజకీయాల్లో అవి ఆచరణ సాధ్యం కావు. ట్రంప్ ప్రస్తుతం అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మస్క్‌తో కోల్డ్ వార్ నడుస్తున్నప్పటికీ, డొనాల్డ్ ట్రంప్‌కు కన్జర్వేటివ్ ఓటర్లలో బలమైన మద్దతు ఉంది. ఆయన రెండో సారి అధ్యక్ష పదవికి న్యాయపరంగా అర్హుడే కాకుండా తన మద్దతుదారుల మధ్య అపారమైన అభిమానాన్ని కలిగి ఉన్నారు. మస్క్ ప్రత్యక్ష రాజకీయ పోటీలో ఉండడు, కానీ పరోక్షంగా తన ప్రభావాన్ని కొనసాగిస్తాడు. పెద్ద ప్రభుత్వ వ్యతిరేకత, ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్ష రంగం వంటి అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, విధాన స్థాయిలో మార్పులను ప్రభావితం చేస్తాడు.కొన్ని సందర్భాల్లో మస్క్, ట్రంప్ మధ్య విభేదాలు భగ్గుమన్నప్పటికీ, పూర్తి స్థాయిలో వ్యతిరేకంగా మారే అవకాశం తక్కువ. ఎందుకంటే, మస్క్ కంపెనీలకు ఫెడరల్ సంబంధాలు (ప్రభుత్వంతో సంబంధాలు) అవసరం. అలాగే, ట్రంప్ కూడా మస్క్ యొక్క ఆర్థిక, సాంకేతిక ప్రభావాలను పూర్తిగా విస్మరించలేడు. భవిష్యత్తులో ట్రంప్ ప్రభుత్వం టెస్లా లేదా స్పేస్‌ఎక్స్‌కు ఫెడరల్ సహాయం తగ్గించినట్లయితే, మస్క్ ఒక నిర్ణయానికి రావచ్చు. అతను డెమొక్రాట్‌లకు దగ్గరవ్వడం లేదా "టెక్ స్వావలంబన"ను నినాదంగా మలచుకోవడం వంటి మార్గాలను ఎంచుకోవచ్చు. అదే సమయంలో ట్రంప్.. జెఫ్ బెజోస్ వంటి మస్క్ ప్రత్యర్థులకు దగ్గరయ్యే అవకాశం ఉంది. ఇది "స్పేస్ రేస్"ను మరింత తీవ్రతరం చేస్తుంది. ఎలాన్ మస్క్ అమెరికా అధ్యక్షుడిగా చట్టపరంగా కాలేడు. అయితే అమెరికన్ విధానాలపై అతని ప్రభావం మాత్రం తగ్గదు. డొనాల్డ్ ట్రంప్ రాజకీయ అగ్రస్థానంలో కొనసాగినప్పటికీ, మస్క్ ఒక శక్తిగా పరోక్షంగా ప్రభావం చూపుతూనే ఉంటాడు. అమెరికా రాజకీయ రంగంలో ఇది ఒక నూతన శకం ప్రారంభమవుతోందనడంలో సందేహం లేదు, ఇక్కడ సాంకేతిక దిగ్గజాలు, వ్యాపారవేత్తలు రాజకీయాలపై తమ ప్రభావాన్ని పరోక్షంగా చూపుతున్నారు.

## ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత ఉంది

మొదటిపేజీ తరువాయి

ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలో వృత్తిపట్ల అంకితభావం చూపి అద్భుత ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయురాలు ఎం.కల్యాణి కుమారిని కుటుంబంతో సహా ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మంత్రి నారా లోకేష్ 'షైనింగ్ టీచర్' పేరుతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారు2017లో జేఎం తండా మండల పరిషత్ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయురాలు కల్యాణి తన అంకితభావంతో పాఠశాల రూపురేఖలు మార్చి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయులందరికీ ఆమె ఆదర్శంగా నిలిచారు. తాను బాధ్యతలు చేపట్టేనాటికి పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు కేవలం 14 మంది విద్యార్థులు మాత్రమే ఉండగా అందులో ఇద్దరు మాత్రమే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేవారు. ఒకానొక దశలో పాఠశాలను మూసివేయాలని భావించారు. ఉపాధ్యాయురాలిగా ఆమె బాధ్యతలు చేపట్టిన తర్వాత సొంత నిధులతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు పాఠశాలలో మౌలికసదుపాయాల కల్పనకు కృషిచేశారు. తన పనితీరుతో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించారు. దీంతో 2020-21 విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య 53 కి పెరిగింది. పొరుగు గ్రామాల నుంచి కూడా విద్యార్థులు చేరడం ప్రారంభించారు. ఇక్కడ విద్యనభ్యసించిన వారిలో 23 మంది విద్యార్థులు గురుకులాల్లో ప్రవేశం పొందగా, ఒకరికి ప్రతిష్టాత్మక నవోదయ పాఠశాలలో ప్రవేశం లభించింది. ప్రస్తుతం పాఠశాలలో 43 మంది విద్యార్థులు ఉన్నారు.విద్యార్థిగా మారిన విద్యాశాఖ మంత్రిషైనింగ్ టీచర్ తో సమావేశం సందర్భంగా విద్యార్థిగా మారిన విద్యశాఖ మంత్రి నారా లోకేష్.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం చేపట్టాల్సిన చర్యలపై ఉపాధ్యాయురాలి నుంచి ఎంతో హుందాగా సలహాలు సూచనలు స్వీకరించారు. వాటిని ఆచరణలో పెడతామని హామీ ఇచ్చారు. పట్టుదలతో స్కూల్ ను అద్భుతంగా తీర్చిదిద్దారని అభినందించారు. సింగిల్ టీచర్ గా ఉండి పెద్దసంఖ్యలో అడ్మిషన్లు తీసుకురావడం చరిత్ర అని ప్రశంసించారు. మీ నుంచి ఎంతో నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు కల్యాణి మాట్లాడుతూ.. నా వద్ద చదువుకునే విద్యార్థులు ఉన్నతంగా రాణించాలనే ఆశయంతో పనిచేశాను. ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి విద్య లభిస్తుందనే నమ్మకం తల్లిదండ్రుల్లో కల్పించాలి. స్టార్ ఆఫ్ ది వీక్ పేరుతో ప్రతి సోమవారం హోం వర్క్, హాజరు, క్రమశిక్షణ, ప్రేయర్, హ్యాండ్ రైటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత యూనిఫాంలో అత్యుత్తమంగా నిలిచిన విద్యార్థికి బహుమతి అందజేస్తాను. వారి ప్రోగ్రెస్ ను నిరంతరం పర్యవేక్షిస్తాను. 'దీర్ఘాయుష్మాన్ భవ' పేరుతో విద్యార్థుల పుట్టినరోజు నాడు వ్యక్తిగత పరిశుభ్రత తెలియజేసేలా టీచర్ కు సబ్బు ప్రదానం చేసే సంస్కృతి తీసుకువచ్చాం. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండేందుకు 'మా తొలి అడుగు' పేరుతో వారికి అవసరమైన పలక, బలపం, పెన్నులు, నోట్ పుస్తకాలు అందజేస్తాం. ఎవరైనా స్కూల్ కు సెలవు పెట్టాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలి. నేను సెలవు పెట్టాలన్నా అనుమతి తీసుకుంటాను. పిల్లలు బాగా చదవకపోతే తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడతాను. ప్రతి రోజూ హోంవర్క్ ఇస్తాను. చిన్న పిల్లలకు ఫ్రూట్స్, వెజిటబుల్స్ ఫోటోల ప్రదర్శన ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి కలిగిస్తానని వివరించారు. మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ వల్ల ఎంతో ప్రయోజనం ఉందని, ఏకోపాధ్యాయ పాఠశాలలకు అదనంగా మరో టీచర్ ను కేటాయించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం సీరియస్ గా ఉందని తెలియాలి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 9,600 పాఠశాలలకు తరగతికో ఉపాధ్యాయుడు ఉన్నారు. భవిష్యత్ లో మరింత మెరుగుపరుస్తాం. విద్యార్థులకు హోంవర్క్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. స్టార్ ఆఫ్ ది వీక్ ఆలోచన బాగుంది. డిజిటల్ విద్యకు ప్రాధాన్యత ఇస్తాం. ఇప్పటికే మెగా పీటీఎం నిర్వహణతో పాటు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందిస్తున్నాం. నిజానికి ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది. ఇక్కడే క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారు. పట్టుదల ఉంటుంది. విద్యార్థులకు వర్క్ బుక్స్, రాజ్యాంగంపై చిన్నవయసులోనే అవగాహన కలిగించేలా చర్యలు తీసుకున్నాం. ముందు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, మంత్రులు దృష్టిసారిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం సీరియస్ గా ఉందని తెలియాలి. డీఎస్సీ పై 30 కేసులు వేశారు. అన్నింటినీ దాటుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. సమాజంలోనూ మార్పురావాలని, విద్య ద్వారానే ఉన్నతస్థాయికి వెళ్తామన్నారు. ఇకపై ఉత్తమ ఉపాధ్యాయులను కలిసి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. విద్యాశాఖ మంత్రి స్వయంగా కలిసి సత్కరించడం పట్ల ఉపాధ్యాయురాలు కల్యాణి కుమారి హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి!

మొదటిపేజీ తరువాయి

"అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్ర వైద్యులు ఇక్కడికి వచ్చినప్పుడు వారి సేవలను వినియోగించుకోవడానికి ప్రస్తుతం ఒక ప్లాట్‌ఫామ్ లేదు. అలాంటి వారికోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం"అని ఆయన తెలిపారు. ఈ వేదిక ద్వారా కార్పొరేట్ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులతో అనుసంధానమై పేదలకు సేవ చేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు తాము అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఇప్పటివరకు రూ. 1,400 కోట్లు పేదల వైద్యం కోసం ఖర్చు చేశామన్నారు. విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ. 11,500 కోట్లు, విద్యారంగానికి రూ. 21 వేల కోట్లు కేటాయించామని వివరించారు. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో ఉన్న కోటి మంది మహిళల ఆరోగ్య వివరాలతో హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల్లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, నివారణ చర్యల్లో భాగంగా వారందరికీ ప్రత్యేక ఐడీ నంబర్‌తో కూడిన హెల్త్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. క్యాన్సర్ చికిత్సలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌లో ఆరోగ్య రంగానికి ఒక ప్రత్యేక అధ్యాయాన్ని కేటాయించామని, డాక్టర్ నాగేశ్వర రెడ్డి వంటి నిపుణుల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఐజీ ఆసుపత్రి సేవలను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల నుంచి రోగులు చికిత్స కోసం ఏఐజీకి రావడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. మన నర్సులకు జపాన్‌లో మంచి డిమాండ్ ఉన్నందున, వారికి జపనీస్ భాషలో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు

మొదటిపేజీ తరువాయి

గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పు డు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితం గా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ

మొదటిపేజీ తరువాయి

సుమారు 140 రోజుల తర్వాత ఆయన విజయవాడ సబ్ జైలు నుంచి బయటకు వచ్చారు. వివరాల్లోకి వెళితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల నేపథ్యంలోనే గత ఫిబ్రవరి 16న ఏపీ పోలీసులు ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసి జైలుకు తరలించారు. అప్పటి నుంచి జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఆయన, తన అరెస్టుపై న్యాయపోరాటం చేస్తూ వచ్చారు. తాజాగా ఇళ్ల పట్టాల కేసులో ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన నూజివీడు న్యాయస్థానం, షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైంది. వంశీ విడుదల సందర్భంగా విజయవాడ జైలు వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఆయనకు స్వాగతం పలికేందుకు ఆయన భార్య పంకజ శ్రీతో పాటు వైసీపీ ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వీరిలో కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్, కైలే అనిల్, పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవభక్తుని చక్రవర్తి తదితరులు ఉన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా భారీగా చేరుకుని ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల భీభత్సం .. 51మంది మృతి

మొదటిపేజీ తరువాయి

ఈ ఘటనల్లో 103 మంది గాయపడ్డారని నివే దిక వెల్లడించింది. 204 ఇళ్లు దెబ్బతినగా, వాటిలో 22 పూర్తిగా ధ్వంసమయ్యాయని పేర్కొంది. ప్రజా మౌలిక వసతుల కు అధిక నష్టం వాటిల్లిందని, ఇది రూ.283.39 కోట్లుగా అంచనా వేసినట్లు నివేదిక తెలిపింది.

## ఇంటింటికీ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-





ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించింది. ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్ బాబు, పరిటాల సునీత, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటినీ సందర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'సూపర్ 6' హామీల పురోగతిని ప్రజలకు వివరిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు.ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని కూటమి నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ ప్రధాని షేకహేసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

మొదటిపేజీ తరువాయి

నిషేధిత బంగ్లాదేశ్ ఛత్ర లీగ్ (బిసిఎల్) నేత షకీల్ అక్రాంత్ బుల్బుల్‌తో తనపై 227 కేసులు నమోద్యాయని, దీంతో తనకు 227 మందిని చంపడానికి లైసెన్స్ లభించిందని హసీనా ఆరోపించినట్లు లీకైన ఆడియో క్లిప్‌లో ఉంది. ఈ ప్రకటన కోర్టు ధిక్కరణ ప్రత్యక్ష ప్రయత్నంగా పరిగణించినట్లు ట్రిబ్యునల్ పేర్కొంది. షకీల్ అక్రాంత్ బుల్బుల్‌ను కూడా దోషిగా నిర్ధారించిన ఐసిటి రెండు నెలల జైలు శిక్ష విధించినట్లు మీడియా పేర్కొంది.

వారి అరెస్ట్ లేదా వారు లొంగిపోయిన నాటి నుండి శిక్షలు అమల్లోకి వస్తాయని ట్రిబ్యునల్ తెలిపింది.

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తం కావడంతో ప్రధాని పదవికి రాజీనామా చేసి, దేశాన్ని వీడిన హసీనా, ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ప్రధాని పదవికి రాజీనామా చేసిన అనంతరం ఆమెపై పలు కేసులు నమోదయ్యాయి. అయితే ఒక కేసులో శిక్షపడటం ఇదే మొదటిసారి.

ప్రజాభూమి



## పారిశుద్ధ్య పనులో అలసత్వం వహించవద్దు ఎంపీడీవో సరళ కుమారి

ప్రజాభూమి, కామవరపుకోట



పారిశుద్ధ్య పనిలో సిబ్బంది అలక్ష్యం లేకుండా పని చేయాలి కామవరపుకోట ఎంపీడీఓ ఎం.సరళ కుమారి అన్నారు.బుధవారం స్థానిక కామవరపుకోట గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బందితో పారిశుధ్య నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.అలాగే గ్రామంలో దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలి అని తెలిపారు.గ్రామంలో చెత్త సేకరణ కోసం కొత్తగా 3 రిక్షాలు కొనుగులు చేయునట్లు సర్పంచ్ కర్రిపోతు అనూష చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి నాయక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి. మునీర్

ప్రజాభూమి, వేలేరుపాడు





సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బంధం నాగేశ్వరరావు అధ్యక్షతన మండల కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునీర్ మాట్లాడుతూ, ఈనెల 5 ,6 ,7 తేదీలలో చింతలపూడిలో నిర్వహించే ఏలూరు జిల్లా సిపిఐ మహాసభలకు అధిక సంఖ్యలో కార్యకర్తల పాల్గొనాలన్నారు.ఏలూరు జిల్లా ఏర్పడ్డాక రెండవసారి జిల్లా మహాసభలు జరుపుకుంటున్నామన్నారు. ప్రభుత్వం పోలవరం నిర్వాసిత సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పోరాటాలు చేస్తే తప్ప ప్రజా సమస్యల పరిష్కారం అయ్యే పరిస్థితి లేదని , ఈ పరిస్థితుల్లో ఐక్యంగా సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు సూచించారు. మండల పార్టీ నిర్ణయం మేరకు వెయ్యి మంది కార్యకర్తలు జిల్లా మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, మండల కార్యదర్శి బాడిశ రాము, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యర్రా మధు, కౌన్సిల్ నాయకులు వెంకటేశ్వర్లు, కరటం సీతామహాలక్ష్మి, పిట్ట వీరయ్య, గోపి వర్మ, కార్ యూనియన్ నాయకులు సూరిబాబు, చంటి, మోసిన్ పాల్గొన్నారు.

వేలు పెడితే సొమ్ము మాయం!

## నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని దోచుకుంటున్న బ్యాంకు మిత్రాలు. తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసిన ఓ మహిళ.

ప్రజాభూమి ,వేలేరుపాడు



అమాయక గిరిజనుల నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని అనేక విధాలుగా సొమ్మును దోచుకోవటం వేలేరుపాడు మండలంలో ఎక్కడ చూసినా సహజంగా మారింది. ఈ విధంగా వేలు పెట్టి తనకు తెలవకుండా 5వేల రూపాయలు నష్టపోయిన ఓ గిరిజన మహిళ , బుధవారం స్థానిక ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ కు బుధవారం ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి చిన్నక్క ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే సంవత్సరం మే నెల ఏడవ తేదీన, వేలేరుపాడు లోని ఏపీజీవీబీ కి కూతవేటు దూరంలో గల, బ్యాంకు మిత్ర ల వద్దకు వెళ్లి నా ఆధార్ కార్డుతో ,వేలు పెట్టి తాను పనిచేసుకున్న ఉపాధి హామీ డబ్బులు మూడు వేల రూపాయలు ను,( 30 114305) అనే ఐడి నెంబర్ గల, బ్యాంకు మిత్ర నుంచి తీసుకోవడం జరిగిందని, తెలిపింది. అయితే ఆరోజు ఆ బ్యాంకు మిత్ర తనును రెండు, మూడు సార్లు వేలిముద్రలు వేయించిందని అనుమానం వ్యక్తం చేసింది. తీరా ఇటీవల ఇదే మండలంలో మరో బ్యాంకు అయిన, యూనియన్ బ్యాంకు లో తనకు ఎకౌంటు ఉందని, తాను మే నెల 7వ తేదీ అంటే బ్యాంకు మిత్ర దగ్గర 3000 తీసుకున్న రోజే యూనియన్ బ్యాంకు లో 5000 రూపాయలు ఆధార్ ఏలు ముద్ర తో తీసుకున్నట్లు తమ కుటుంబీకులు గుర్తించడం జరిగిందన్నారు. తాను ఆరోజు కేవలం తాను పనిచేసిన ఉపాధి సొమ్ము మూడువేల రూపాయలు మాత్రమే తీసుకున్నానని, మరో ఐదు వేలు వేరే బ్యాంకులో వి తీసుకోలేదని తెలిపారు. తన ప్రమేయం లేకుండా తన అకౌంట్ నెంబర్ 307 4120 1 00 00739 అనే అకౌంట్ నుంచి మోసపూరితంగా ఐదువేల రూపాయలను కాజేసిన ఆ ఐడి నెంబర్ గల బ్యాంకు మిత్రపై చర్య తీసుకోవాలని ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇదే మండలంలో తన మాదిరి ఎంతోమంది అమాయక గిరిజనుల నుంచి పెద్ద మొత్తంలో సొమ్ములు కాజేస్తున్న బ్యాంకు మిత్రాలు, మరియు పుట్టగొడుగుల్లా పెరిగిన ఆధార్ మినీ ఎటిఎంలపై తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ మోహన్ను వివరణ కోరగా ,ఫిర్యాదులు అందాయని తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు

## జీలుగుమిల్లి పశుగణ పర్యవేక్షణ కేంద్రం నందు అరుదైన శాస్త్ర చికిత్స చేసిన డాక్టర్ రాజు

ప్రజాభూమి ,జీలుగుమిల్లి




ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన బొంతు నాగేశ్వరరావు వారి గేదె ప్రాంతీయ పశు వైద్యశాల నందు ఉదయం 11 గంటల సమయంలో వైద్యశాలకు అతని గేదెను తీసుకురావడం జరిగింది. వైద్యులు ఆ గేదెను పరీక్షించి ఎనిమిది నెలల చూడు గేదె అని నిర్ధారించి కడుపులోనే దూడ చనిపోయిందని పశు వైద్య అధికారి డాక్టర్ రాజు, నిర్ధారించారు. చనిపోయి వారం రోజులు అయిందని తెలియజేశారు. దూడను,ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు తీయకపోతే గేదె కూడా చనిపోయే ప్రమాదం ఉందని సుమారు రెండు గంటలు ప్రయత్నించి దూడను బయటకు తీయడం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ డాక్టర్ రాజు, ,ఏ . గంగరాజు, తేజు, పుష్ప, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చనిపోయిన దూడను మమ్మీ ఫైడ్ పిటస్ గా పిలుస్తారు. అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా పశువులను పొడి ప్రదేశాల్లో సురక్షితంగా కట్టేయాలని ఆయన తెలియజేశారు. గాలికుంట వ్యాధులు, రాకుండా తగు చర్యలు తీసుకోవాలని దోమల తెరలు ఉపయోగించుకొని పశువుకి,పశువుకి, దూరంగా కట్టేయాలని ఆయనే తెలియజేశారు.

## కంప్యూటర్, ఆంగ్ల పరిజ్ఞానం ఎంతో అవసరం

### -డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించిన ప్రిన్సిపాల్ డా. యం. ప్రగతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి కనీస ఆంగ్ల, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. డిగ్రీలో చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థినుల కోసం స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం, కంప్యూటర్ సైన్స్ విభాగాలు దాదాపు నెల రోజులపాటు వేరువేరుగా నిర్వహించే సర్టిఫికెట్ కోర్సులను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్చుకునే మెళకువలు, కనీస కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆంగ్ల అధ్యాపకులు రంగనాయకులు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు పార్వతి లను ప్రిన్సిపాల్ అభినందించారు. 30 రోజులపాటు కొనసాగే రెండు సర్టిఫికెట్ కోర్సులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.శ్రీధర్, అధ్యాపకులు డా. ప్రకాష్ రావు, భోజప్ప, అమరేష్, నందిని, అప్సనా భాను, ఉపేంద్ర, అనూష, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు పాల్గొన్నారు.

## మెప్మాలో పౌర సేవలు సత్వరం అందించేందుకు డిజిటల్ విధానానికి శ్రీకారం

**మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా నిడదవోలు పురపాలక సంఘంలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లు పంపిణీ**
**డిజిటల్ విధానంతో మెప్మాలో సేవలు మరింత పారదర్శకంగా అందుతాయన్న మంత్రి దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



కార్పొరేషన్ లు, మున్సిపాలిటీల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు త్వరితగతిన సేవలు అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) లో డిజిటల్ విధానానికి శ్రీకారం చుట్టిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.బుధవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు స్థానిక పురపాలక సంఘంలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్ లకు మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రిసోర్స్ పర్సన్స్ కు పనిభారం, సమయాభావం తగ్గించాలనే ఉద్దేశంతో ట్యాబులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని ట్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌరులు తమకు కావాల్సిన మున్సిపల్, ఇతరత్రా సేవలను అడిగితే త్వరితగతిన అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ ను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. తద్వారా ప్రజల చేతిలోనే ప్రభుత్వం ఉంటుందన్నారు.త్వరలోనే ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటికే ట్యాబ్ ల ద్వారా ఆన్ లైన్ నమోదు,అవగాహన కల్పించే ఉద్దేశంతో శిక్షణ అందించామని తెలిపారు.ప్రజానీకానికి మరింత త్వరగా సేవలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ రిసోర్స్ పర్సన్ లకు సూచించారు.మెప్మా, డ్వాక్రాలు సీఎం నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రికలు అని ఈ సందర్భంగా అభివర్ణించారు. మహిళల సంక్షేమానికి, సాధికారతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ డిజిటల్ విధానంతో మెప్మాలో సేవలు మరింత పారదర్శకంగా అందుతాయని పేర్కొన్నారు.

## సమ్మెను జయప్రదం చేయండి

### -సమ్మె నోటీసు అందజేసిన నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కార్మికుల డిమాండ్ల సాధన కొరకు ఈ నెల 9వ తేదీన చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెకు సహకారం అందించాలని సిఐటియు పట్టణ కన్వీనర్ రాము నాయకులతో కలిసి వివిధ పరిశ్రమల యాజమాన్యాలను కోరారు. బుధవారం హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గొల్లాపురం పారిశ్రామిక వాడలలో వివిధ పరిశ్రమల యాజమాన్యాలకు కార్మికులతో కలిసి సమ్మె నోటీసులను అందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, హిందూపురం రూరల్ మండలం తూముకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలో ఉన్న పరిశ్రమ నిర్వహకులు కార్మిక చట్టాలను ఏ మాత్రం పాటించడం లేదన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అదే విధంగా గార్మెంట్స్ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ సౌకర్యాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగిన సందర్భంగా యాజమాన్యం పూర్తి బాధ్యత వహించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలకు అనుకూలంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చట్టాలను మారుస్తోందన్నారు. చట్టాలను మార్చడమే కాకుండా కార్మికుల ప్రయోజ నాల కోసమే చట్టాలను మార్పు చేస్తున్నామంటూ గొప్పలు చెబుతున్నారని తెలిపారు. 150 ఏళ్ల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలలో కార్మికులకు ఉపయోగపడే అంశాలను తొలగించి లేబర్ కోడ్లు తెచ్చిందన్నారు. లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా పోతోందన్నారు. ఏదో ఒక సాకుతో యూనియన్ల గుర్తింపును రద్దు చేస్తారని వివరించారు. ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఏ విధమైన గ్యారెంటీ గాని భద్రత గాని లేని ఉద్యోగాలు మాత్రమే ఇస్తారని ఆరోపించారు. కనీస వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, పెన్షన్ ఏమి అమలు కాలేదన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని, ప్రమోషన్స్ హెచ్.ఆర్. పాలసీ చట్టబద్దమైన సౌకర్యాలు కల్పించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, స్కీం వర్కర్లకు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న నేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యా ప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబిడియు పట్టణ కో కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో కొత్త జోష్ ప్రముఖ న్యాయవాదుల చేరికతో ఉత్సాహం

### బలమైన నాయకత్వమే బీజేపీ విజయ రహస్యం

### రాష్ట్రానికి ఆదర్శంగా ధర్మవరం అభివృద్ధి.

### మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణం 9వ వార్డుకు చెందిన ప్రముఖ న్యాయవాదులు రామానాయుడు, రంజిత్ బుధవారం వారి అనుచర వర్గంతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కండువా కప్పి వీరిని ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బలమైన నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోంది.ఇంత సమగ్ర అభివృద్ధిని చూచి ఆకర్షితులైన రామానాయుడు, రంజిత్ బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. ధర్మవరం పట్టణంలోని బీసీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ హాస్టల్‌ను మంత్రి సత్య కుమార్ చొరవతో మంజూరు చేయించారని, పట్టణానికి దూరంగా ఉన్న గ్రామాల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగపడనుందని హరీష్ బాబు వివరించారు. అదేవిధంగా, బత్తలపల్లి మండలంలో వ్యవసాయరంగ అభివృద్ధికి కృషి విజ్ఞాన కేంద్రం (%ఖఎఖ%) ఏర్పాటు కోసం భూముల పరిశీలన పూర్తయ్యిందని, రైతులకు శాస్త్రీయ పద్ధతులు అందించేందుకు ఇది ఎంతో ఉపయోగపడనుందని చెప్పారు. ధర్మవరం హస్తకళల అభివృద్ధికి దోహదపడే విధంగా, Infrastructure and Technology Support Scheme for Handicraft Sector కింద ముడి పదార్థాల డిపో ఏర్పాటుకు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ మే 13, 2025న అధికారికంగా ఉత్తరం రాశారని, దానిని సంబంధిత శాఖలకు చర్యలు తీసుకునేలా పంపినట్లు హరీష్ బాబు వెల్లడించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రోత్సహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన ప్రజల్లో విశ్వాసం పెంచుతున్నాయని, త్వరలో మరెంతోమంది నాయకులు,ప్రజా ప్రతినిధులు బీజేపీలో చేరబోతున్నారని హరీష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు,బిజెపి సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గుంతకల్లులో బుధవారం డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వేద హాస్పిటల్లో వైద్యులు డాక్టర్ జయవర్ధన్ రెడ్డిని శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం కోసం తన దగ్గరకు వచ్చే వ్యాధిగ్రస్తులకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యాన్ని అందిస్తూ డాక్టర్ జయవర్ధన్ రెడ్డి విశిష్ట సేవలను అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్, విశ్రాంత విద్యుత్ ఉద్యోగి చంద్రశేఖర్, పాండురంగ, మహబూబ్ బాష,అస్లాం, లక్ష్మీప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాస్టర్స్ ఫెలోషిప్ వార్షికోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పాస్టర్స్ ఫెలోషిప్ సిల్వర్ జుబ్లీ వార్షికోత్సవం బుధవారం సూగురు లోని బేతేలు పెంతికోస్ట్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. హిందూపురం పాస్టర్స్ ఫెలోషిప్ ప్రారంభించి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆత్మీయ గీతాలతో వాక్య సందేశం దేవునికి మహిమ కరంగా నిర్వహించట్టు తెలిపారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన రెవ బి. బాబీ అబ్రహం మాట్లాడుతూ, హిందూపురంలో సేవకులు కలిసికట్టుగా ఒకరిని ఒకరు గౌరవిస్తూ ప్రోత్సహిస్తూ సేవలో ముందుకు కొనసాగాలని దేవుని సేవలో యేసు క్రీస్తు నేర్పిన యేసే మార్గం అని ఆ మార్గం సేవ అని, సేవే మార్గం ప్రేమే లక్ష్యం అనే విదంగా ప్రేమ కలిగి ఉండాలని తెలిపారు. ఫెలోషిప్ వ్యవస్థాపకులు రెవ డా ఎన్ డేవిడ్ మాట్లాడుతూ, దేవుని చిత్తం లో ఏర్పాటు చేసిన ఈ ఫెలోషిప్ ఇంత కాలం ఇలా కొనసాగడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.ఈ ఫెలోషిప్ ముఖ్య ఉద్దేశం సేవకులను సేవ లో బలపరుస్తూ సంఘాలకు సహాయకరం గా ఉంటూ సేవకులను సేవలో ప్రోత్సహిస్తూ ఎలా ఉండాలో తెలుపుతూ ఇతరులను ఎలా ప్రేమించాలి అని తెలుపుతూ ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక సేవకులకు సహాయం చేస్తున్నాడా అభినందనీయమన్నారు. బరియల్ గ్రౌండ్ విషయం లో ఎంతో ప్రయాస పడి హిందూపురం క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్ కలిగి ఉండటానికి ఫెలోషిప్ ద్వారా సాధ్యం పడిందని తెలియచేశారు. ఇలా ఎన్నో గొప్ప కార్యక్రమాలు 25 సంవత్సరం లలో చేయడం జరిగిందని వివరించారు. రానున్న రోజుల్లో ఇంకా మరన్నో గొప్ప కార్యక్రమాలు ఫెలోషిప్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులు ఎస్.యేసు రత్నం మాట్లాడుతూ, సేవకులు ఐక్యత కలిగి భవిష్యత్తులో గొప్ప ఉజ్జీవాన్ని తీసుకు రావాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు రెవ.డా.ఎస్.డేవిడ్ రాజ్, వ్యవస్థపాక అధ్యక్షులు రెవ.డా.ఎన్.డేవిడ్, కార్యదర్శి రెవ. కె. జయరాజ్, కోశాధికారి కె. విజయకుమార్, ఉప కోశాధికారి, పాస్టర్. జే. జేమ్స్, లైఫ్ వైరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

### -హిందూపురంలో సుపరిపాలకు తొలి అడుగు ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ డిఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీలు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణం, రూరల్ మండలంలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రారంభానికి ముందు సూగూరు శ్రీ ఆంజినేయ స్వామి ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సూగూరులో నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ఆరు పథకాలను సంపూర్ణంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నారని, ఇప్పటికే నిరుద్యోగ యువత కోసం డీఎస్సీ నిర్వహించడం, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు 3000 నుండి 4000 రూపాయలకు పెంచడం, అమ్మ దీవెన పథకం కింద చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు 15 వేల రూపాయలు అకౌంట్ లో జమ చేయడం జరిగిందని, మిగిలిన పథకాలు కూడా ఆగస్టు 15 కు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తారని, మిగిలిన పథకాలు కూడా త్వరలో అమలు చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వివరించారు. వార్డుల్లో, గ్రామంలో ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, ఆర్ఎంఎస్ షఫీవుల్లా, దేవినహల్లి ఆనంద్, లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, మండల కన్వీనర్ రాము, అంజాద్, మంగేష్ తో పాటు పలువురు కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యత, అప్రమత్తత వైద్య వృత్తికి ఎంతో అవసరం

### లైన్స్ క్లబ్ ఆఫ్ గీతాంజలి అధ్యక్షుడు డాక్టర్ పురాణం రాజేశ్వర శర్మ.

ప్రజాభూమి, విజయవాడ.



వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికి బాధ్యత, అప్రమత్తత ఎంతో అవసరమని లైన్స్ క్లబ్ ఆఫ్ గీతాంజలి అధ్యక్షుడు డాక్టర్ పురాణం రాజేశ్వర శర్మ అన్నారు. ఈనెల 1వ తేదీన డాక్టర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ గీతాంజలి దుర్గా తేజ, అంజలి సంయుక్త నిర్వహణలో పలువురు వైద్యులను సత్కరించారు. ఈ క్రమంలో ప్రసాదంపాడు లోని సంతాన సాఫల్యత ప్రముఖ వైద్యులు, లయన్స్ డిస్ట్రిక్ట్ 316 డి రీజనల్ చైర్ పర్సన్ యక్కటి సుధాకర్ బాబు, డాక్టర్ దుర్గా పావని దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ గీతాంజలి అధ్యక్షుడు డాక్టర్ పురాణం రాజేశ్వరశర్మ మాట్లాడుతూ మన తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, అనేక కారణాలతో ఏర్పడే అనారోగ్యాలకు వైద్య సహాయం చేసి వైద్యులు పునర్జన్మను ప్రసాదిస్తారని అన్నారు. అందుకే వైద్యోనారాయణ హరిః అనే ఆర్యోక్తి వచ్చిందన్నారు. వ్యక్తుల ఆరోగ్యం పైనే దేశ సంపద, భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, అటువంటి ప్రజారోగ్యాన్ని పరిరక్షించే వైద్యులు నిజమైన దేశ సేవకులను కొనియాడారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్య వృత్తిలో ఉన్న తమను సన్మానించడం ఎంతో సంతృప్తినిచ్చిందని సన్మానం పొందిన వైద్యులు స్పందించినట్లు శర్మ చెప్పారు. ఈ సందర్భంగా వైద్య వృత్తి, వైద్యులపై డాక్టర్ పురాణం రాజ్ రాజేశ్వర శర్మ రచించి, వినిపించిన కవిత పలువురిని ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మదేశం వసంత్ కుమార్, లైన్స్ క్లబ్ కార్యదర్శి బోడే ఆంజనేయరాజు, గుర్రం ఏడుకొండలు, కృష్ణ ప్రసాద్, పావని, తదితరులు హాజరయ్యారు.

## ముందస్తు సహాయకచర్యలు చేపట్టాలని సిపిఎం వినతి

ప్రజాభూమి, వెలేరుపాడు



రానున్న గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే సహాయక చర్యలు చేపట్టాలని బుధవారం తాసిల్దార్ కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ధర్మల రమేష్, సీనియర్ నాయకులు మడివి దుర్గారావు మాట్లాడుతూ ,పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన మండలంలోని ఉన్న ప్రజలు ప్రతి ఏట ఇబ్బందులు పడుతున్నారని, గత వరదలు ఇంకా కళ్ళల్లోనే కథ లాడుతున్నాయని గుర్తు చేశారుకాబట్టి, గత వరదల సమయంలో జరిగిన నిర్లక్ష్యాన్ని పునరావృతం కాకుండా ముందస్తుగా మండలానికి తగినన్ని బొట్లు ఏర్పాటు చేయాలనీ, ముందుగానే తాత్కాలిక పునరావాసాలు ఏర్పాటు చేయాలని, ఏర్పాటు చేసిన పునరావాసల్లో హెల్త్ క్యాంపులు పెట్టాలని, నిత్యవసర సరుకులు బరకాలు, కిరోసిన్ లాంటివి ముందే అందిచలని కోరారు. సామాగ్రి తరలింపు సమయంలో కనీసం రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వాలు ఇవ్వట్లేదు అని గుర్తు చేశారు, రానుపోను ఖర్చులు కూడా ప్రభుత్వమే ఇవ్వాలని తెలియజేశారు. వరదల సమీక్ష సమావేశం మండలంలోని అఖిలపక్షం తోటి సమావేశం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో కి సిపిఎం బృందం అందించింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కారం వెంకట్రావు, మడకం ఏసుబాబు, కొత్త వెంకటేశ్వర్లు, కరటం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వండి

ప్రజాభూమి, కామవరపుకోట




రైతులు పచ్చిరొట్ట ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ వ్యవసాయ శాఖ అధికారి డి ముత్యాలరావు అన్నారు. తడికలపూడి మరియు కేవీస్ రామవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఏలూరు ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఫణి కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లో కామవరపుకోట మండలం నందు వ్యవసాయ పంటల యందు వరి పంట ప్రధానంగా సాగు చేయడం జరుగుతుందని ప్రస్తుతం ముమ్మరంగా వరి పొలాలు దుక్కులు దమ్ము చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమయంలో రైతులు జీలుగా, జనుము, పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి భూమిలో కలియుదునుతున్నారని, ఈ విధంగా కలియదొందిన తర్వాత అది కొల్లడానికి కనీసం 10 నుండి 15 రోజులు ఆగిన తర్వాత ఊడ్పు వెయ్యాలని తెలిపారు. ప్రధాన వరి పొలంలో దమ్ము చేసేటప్పుడు దమ్ములో 20 కేజీల ముడి జింకు, 20 కేజీల యూరియా, 150 కేజీలు సింగిల్ సూపర్ ఫాస్పేట్, మరియు 20 కేజీల పోటాష్ వంటి రసాయనిక ఎరువులను దమ్ములో వేసి కలియదున్నాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వరి పంట 5600 ఎకరాలు సాగు చేయుటకు ప్రణాళిక శబ్దం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలి :కార్యదర్శి బాలాజీ





ప్రజా భూమి, కామవరపుకోట

పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కార్యదర్శి బాలాజీ కోరారు. ప్రజారోగ్యం దృష్ట్యా వర్షకాలంలో గ్రామంలో ఎక్కడ కూడా నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సాగిపాడు పంచాయతీ కార్యదర్శి బాణావతు.బాలాజీ అన్నారు.మండలంలోని సాగిపాడు గ్రామంలో బుధవారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.గ్రామములోని డ్రైనేజీలోని పూడికలు తొలగించి మురుగు నీరు,వర్షం నీరు బయటకు వెళ్ళుటకు చర్యలు చేపట్టారు.అలాగే గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న పలు డ్రైనేజీ ఆక్రమణలు జెసిబి సహాయంతో తొలగించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గోగు.సుబ్బారావు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడు నియామకానికి తరలి వెళ్లిన పోలవరం బిజెపి నాయకులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఆంధ్రప్రదేశ్ బిజెపి నూతన రథసారధిగా ఎన్నికకు పోలవరం నియోజకవర్గం నుండి బిజెపి శ్రేణులు విజయవాడకు కదిలి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన పి వి ఎన్. మాధవన్ కి జీలుగుమిల్లి మండలం బిజెపి పార్టీ నుండి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి పూర్వపు అధ్యక్షులు కే ఎల్ ఎం ప్రసాద్, పోలవరం మండలం నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, కొండే పార్టీ రామకృష్ణ, కుకునూరు మండలం నుండి, వేలూరుపాడు మండలం , టీ నర్సాపురం మండలం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం మండలాల నుండి అధ్యక్షులు పూర్వపు అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యవర్గ నాయకులు తరలి వెళ్లారు. ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..

### ఏలూరు ఎం.ఆర్.సి కాలనీలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు ఎం.ఆర్.సి కాలనీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య నేతృత్వంలో చేపట్టిన "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ షేక్ నూర్జహాన్, డిఏలూరు అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది బోయిన పెద్దిబోయిన శివప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. ఇంటింటి పర్యటనలో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చొప్పున మంజూరు చేసిన ప్రభుత్వం తల్లుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులు, కుష్ఠ రోగులకు రూ.6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసీమియా బాధితులకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం ఉన్న వారికి రూ.15 వేలు చొప్పున ప్రతి నెలా తమ ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎంపీ పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను ప్రభుత్వం వేగవంతం చేసిందని ఎంపీ తెలిపారు.

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

### టిడిపి శ్రేణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపు..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం లక్ష్మీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" సమీక్ష సమావేశానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం బడ్జెట్లో రూ.47,456 కోట్లు కేటాయించిందని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని ఎంపీ తెలిపారు. మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, 13 నుంచి 11 శాతానికి వడ్డీ తగ్గించి స్త్రీనిధి ద్వారా రూ. 4,500 కోట్లు రుణాలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని, తద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి దెందులూరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎంపీగా చట్టసభలో అడిగిపెట్టిన తరువాత ఇప్పటి వరకు దెందులూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే రాష్ట్ర అభివృద్ధికి డోకా లేకుండా ఉంటుందని ఎంపీ వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రామసీత, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మహేష్ యాదవ్, నాయకులు ప్రజాప్రతినిధులు, నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నమ్మించి మోసం చేశారని వాపోయిన వృద్ధుడు బాబులాను

### ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ పై ఆరోపణ.

ప్రజాభూమి, వేలేరుపాడు







డిపాజిట్ సొమ్ము కు వడ్డీ పెరిగిందని తమ బాండ్ తో బ్యాంకుకు రావలసిందిగా పిలిచి అసలు సొమ్ములో ఎనిమిది వేల రూపాయలు తగ్గించి ,తమకు బ్రాంచ్ మేనేజర్ మోహన్ తీరని మోసం చేశాడని మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన ఎస్కే బాబులాల్ అనే వృద్ధుడు ఆరోపించాడు. ఇందుకు సంబంధించి అతను తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తమ జీవితాలకు ఆసరాగా ఉంటాయని, పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారే తమకు, ప్రభుత్వం అందించిన ఆఖరి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సొమ్మును ఐదు లక్షల రూపాయలను స్థానిక ఏపీజీవీబీలో ఫిక్స్ డిపాజిట్ చేసుకోవడం జరిగిందన్నారు. ఆ డిపాజిట్ పై నెల నెల వచ్చే వడ్డీతో వృద్ధ దంపతులమైన తాము జీవిస్తున్నామని, కాగా స్థానిక బ్రాంచ్ మేనేజర్ మోహన్ తమను బాండ్ పట్టుకొని బ్యాంకుకు రావలసిందిగా సిబ్బందితో పిలిపించి మీకు వడ్డీ పెరిగింది బాండును మార్చాలి అని చెప్పారని, తీరా బాండును మార్పులు చేసి నా 5 లక్షల రూపాయల్లో ఎనిమిది వేలు తగ్గించి4, 92,000 నూతన బాండ్ అందించడం జరిగిందని తెలిపారు. ఎనిమిది వేల రూపాయలను తగ్గించటం ఎంతవరకు సబవని వృద్ధ దంపతులైన బాబులాన్ వాపోయారు. అదేమంటే బ్యాంకు ఖర్చులు ఉంటాయి అనే సాకులు చెబుతున్నారని వాపోయారు. నా అసలు సొమ్ములో తగ్గించేందుకు బ్యాంకు వారికి ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. వారు పెంచే వడ్డీ నాకు గతంలో వచ్చే వడ్డీ కంటే ఒక్క యాభై రూపాయలు మాత్రమే పెరిగిందని మేనేజర్ మోహనే చెప్పాడని ఆ విధంగా చూసుకుంటే ఎన్ని సంవత్సరాలకు నా అసలు సొమ్ములో కట్ అయిన, 8000 నాకు జమ కాగలవని వాపోయారు. తాను డిపాజిట్ చేసుకున్నది ఏడాది కాలానికేనని , యాడాది పూర్తయ్యాక నా సొమ్ము నేను తీసుకుని, ఎక్కువ వడ్డీ వచ్చే విధంగా నేనే డిపాజిట్ చేసుకుందును కదా! ఇంతలోనే తనను ఎందుకు బ్రాంచికి పిలిపించాలి, ఈ విధంగా నా అసలు సొమ్ముకు వేసరు పెట్టాల్సిన అవసరం మేనేజర్ కు ఏమి వచ్చింది అని ప్రశ్నించారు. ఈ విధంగా డిపాజిట్ చేసిన అసలు సొమ్ముకు వెసరు పెట్టటం ఇదే ప్రథమమని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై బ్రాంచ్ మేనేజర్ ను వివరణ కోరగా 8000 కట్టైన మాట వాస్తవమేనని, బ్యాంకు ఖర్చులు ఉంటాయని తెలిపారు.

## బుసరాజుపల్లిలో"సుపరిపాలనలో తొలి అడుగు", "ఇంటింటికి తెలుగుదేశం"

ప్రజాభూమి బుట్టాయగూడెం.



మండలంలోని బూసరాజుపల్లిలో తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బుధవారం "సుపరిపాలనలో తొలిఅడుగు" ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ,పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం డోర్ టూ డోర్ కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజలతో మమేకమై, కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు నగదు అందించి ఆర్థికంగా సహాయపడుతున్నట్లు చెప్పారు. దీపం పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లతో పేద,మధ్య తరగతి వర్గాలకు ఊరట కలిగిందని అన్నారు.16, 347 డీఎస్సీ ఉద్యోగాలు, పోలీస్ శాఖలో నియామకాలు, ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చి ప్రజలను, రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చేయటం, ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో దూసుకు వెళుందని అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకుడు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సొంబాబు(బుట్టాయగూడెం) పారేపల్లి నరేష్ (కొయ్యలగూడెం) అమరవరపు అశోక్(వేలేరుపాడు), బొడ్డు కృష్ణ, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యంత్రప్రగడ శ్రీనివాస్, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు మడకం రామకృష్ణ, ఐటిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, ఏలూరు జిల్లా టెలికాం అడ్వైజరీ డైరెక్టర్ షేక్ సుభాని, ఆకుల అరుణ,చింతల వెంకటరమణ, పెండ్యాల రమాదేవి,యానమదల ప్రసాద్, బాబీ,ఆలపాటి పాణికిషోర్,ఆకుల రాజా,ఉండవల్లి కిరణ్ బాబు, అఖిల్,గద్దె సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ బాజీ, గణపతి,నగేష్, వీర్రాజు,ఉప్పుటి వెంకట్రావు,కేరం వెంకటేశ్వరావు, బడిశా ముత్యాలరావు,కోటిపల్లి ముత్యాలరావు, శ్రీనివాస్ చౌదరి,పైదా వసంతరావు, తదితరులు పాల్గొన్నారు

## ఏపీ ప్రజలు సీఎం గా జగన్మోహన్ రెడ్డిని కోరుకుంటున్నారు

### మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్

ప్రజాభూమి, కామవరపుకోట



ఏపీ ప్రజలు మళ్లీ సీఎంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్‌నే కోరుకుంటున్నారని ఏలూరు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని కళ్లచెర్వు గ్రామంలో "కోట " ఎంపీపీ మేడవరపు సత్యఛాయా వెంకట విజయలక్ష్మిని కలిసి మండలంలో పార్టీ పరిస్థితుల గురించి చర్చించారు. ఈ క్రమంలోనే తనను కలిసిన కోట వైసీపీ కార్యకర్తలతో ఆయన మళ్లీ ఏపీ ప్రజలు జగన్ పాలనే కోరుకుంటున్నారని... పార్టీ కార్యకర్తలు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలని సూచించారు. ఒకటి రెండు నెలల్లో పూర్తి స్థాయిలో పొలిటికల్‌గా యాక్టివ్ అవుతానని తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో మండల వైసీపీ అధ్యక్షులు మిడత రమేష్, జడ్పీటీసీ కడిమి రమేష్, సాయిన కనకరాజు, మేడూరి రంగబాబు, అప్పారావు, మెడంకి చిన్న, ఘంటా భాస్కరావు, తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, ఆరుమళ్ల ధర్మ, సుబ్బు, మోహన్, వేముల సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## వైసీపీ అధినేత జగన్ ను కలిసిన ప్రత్తిపాడు నియోజకవర్గ

# యువజన నాయకులు బదిరెడ్డి గోవింద్,సకురు గుర్రాజు





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన యువజన విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొన్న వైసీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డిని రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు,కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు సకురు గుర్రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఎలా ఉన్నారంటూ ఆయన క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారని బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు,సకురు గుర్రాజు తెలిపారు.నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకి అండగా ఉంటూ పార్టీ ప్రతిష్టను పెంచేలా కష్టపడి పని చేయాలని సూచించారన్నారు.జిల్లాల పర్యటనలో భాగంగా అందరినీ మరోసారి కలుస్తానని,పార్టీ అధికారంలోకి రాగానే పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఇస్తానని చెప్పారన్నారు.ఈ యువజన విభాగ కమిటీ పదవులతో పాటు బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు ఏలేశ్వరం నగర పంచాయితీ 3వ వార్డు కౌన్సిలరుగా,సకురు గుర్రాజు వజ్రకూటం సర్పంచిగా సేవలు అందిస్తున్నారు.అలాగే సమావేశం అనంతరం వారు రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు జక్కంపూడి రాజా,వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్ధ రెడ్డి,ప్రధాన కార్యదర్శి తోట రాంజీలతో కాసేపు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ముచ్చటించారు.

# ఉత్తమ సేవలందించి బదిలీపై వెళ్లిన వ్యవసాయ అధికారిని జోకా అమృత కి పౌర సన్మానం



ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలంలో ఆరు సంవత్సరాలు ఏవో గా పని చేసి రైతు మన్ననలు పొంది ఉద్యోగాన్ని కష్టంగా కాకుండా ఇష్టంగా భావించి రైతులకు మేలు చేసే ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజాక్షేత్రంలో ఉత్తమ అధికారిణిగా పేరు ప్రఖ్యాతులు గడించిన జోకా అమృత ఇటీవల బదిలీపై ప్రత్తిపాడు మండలానికి వెళ్లిన సందర్భంగా ఘన సన్మానం చేసిన వ్యవసాయ శాఖాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి ఈ రాష్ట్రంలో బ్రతికి బట్ట కట్టలేదు 5 ఏళ్ల వైకాపా పాలనలో విధ్వంసాలు మరియు కక్ష సాధింపు చర్యలు, నవ్యాంధ్రను స్వర్ణాంధ్ర ప్రదేశ్ వైపు తీసుకువెళ్లే శక్తి నారా చంద్రబాబు గారు నాయకత్వం లో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఉంది ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలు పురస్కరించుకొని గాజువాక నియోజకవర్గం 67 వార్డులో జోగవాని పాలెం వద్ద కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఈ యాడాదిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రభుత్వంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ తూచా తప్పకుండా అమలుపరిస్తామని అన్నారు జగన్మోహన్ రెడ్డి అసమర్ధత విధానాల వల్ల రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు కోరుకున్న తల్లికి వందనము మరియు ఎన్టీఆర్ ఆసరా పింఛన్లు పేదవాడికి మూడు ఉచిత సిలిండర్లు అన్నా క్యాంటీన్ గాజువాక భూ సమస్య పరిష్కారానికి 45 జీవో మరియు విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు మరియు నిర్వాసితులు హక్కులు పరిరక్షించడానికి సుమారు 14 వేల కోట్ల రూపాయలతో ప్రత్యేకమైన ప్యాకేజీని తీసుకొచ్చామని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ వార్డు టిడిపి అధ్యక్షులు పల్లా రంగా యాదవ్ ప్రధాన కార్యదర్శి కొమ్మనాపల్లి సింహాచలం జీవీఎంసీ కార్పొరేటర్లు కాకి గోవింద్ రెడ్డి లేల కోటేశ్వరరావు గంధం శ్రీనివాసరావు బొడ్డు నరసింహ పాత్రుడు రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి పుచ్చ విజయకుమార్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సర్వశుద్ధి అనంత లక్ష్మి పప్పు రాజారావు అధిక సంఖ్యలో 67వ తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ యూనిట్ మరియు పోలింగ్ బూత్ ఇన్చార్జిలో అందరూ పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేశారు

# మధుపాడ గ్రామంలో రూ.2.63 కోట్లతో జీవీఎంసీ నిధులతో నిర్మించిన రహదారిని ప్రారంభించిన నగర మేయర్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ( జీవీఎంసీ) నిధులతో తాటిపూడి రిజర్వాయర్ హెడ్ వాటర్ వర్క్సుకు వెళ్లే రహదారి కోసం మధుపాడ గ్రామంలో రహదారి పునర్నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ రోజు ఈ రహదారుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు గారు, డి సి సి బి చైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు.రూ.134.83 లక్షల వ్యయంతో కృష్ణాపురం వాటర్ వర్క్స్ నుండి మధుపాడ జంక్షన్ వరకు తారు రోడ్డు, మరో రూ.129 లక్షల వ్యయంతో మధుపాడ జంక్షన్ నుండి విజయనగరం రోడ్డుజంక్షన్ వరకు తారు రోడ్డు నిర్మాణం పూర్తయింది.ఈ సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ, నగర పరిసర ప్రాంతాల ప్రజలకు తాటిపూడి రిజర్వాయర్ నుంచి నీటి అవసరాలు తీరుస్తుంది. అందుకు కృష్ణాపురంలో ఉన్న హెడ్ వాటర్ వర్క్సకి మధుపాడ గ్రామం మీదుగా వెళ్లే రహదారి పాడవడంతో వాటర్ సప్లై అధికారులు, గ్రామ ప్రజలు రహదారి గుండా ప్రయాణించడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామ ప్రజలకు, జీవీఎంసీకి అవసరమైన ఈ రహదారిని నిర్మించడం జరిగింది. మిగిలిన రెండు కిలోమీటర్ల రహదారిని కూడా త్వరలో నిర్మిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ,"ఇలాంటి కీలక రహదారులు పునర్నిర్మాణం కావడం వల్ల నీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు రాకుండా ఉంటాయి. ముఖ్యంగా గ్రామ ప్రజలకు, ప్రతి రోజు రహదారిని వినియోగించే వాహనదారులకు ఎంతో సౌలభ్యం కలుగుతుంది.

ప్రభుత్వం శాశ్వతాభివృద్ధి, సమగ్ర సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. ఇలాంటివి మరిన్ని చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు అందిస్తాం" అని తెలిపారు.



# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ను ప్రతిపాడులో ప్రారంభించినఎమ్మెల్యే సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ను ప్రత్తిపాడు గ్రామం లోని తోట వీధిలో బుధవారం ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మరియు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని , అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ప్రతీ ఇంటికి వెళ్లి వివరించారు. ఏడాది కాలంగా రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాస్వామ్య పాలనను, గత పాలనలో జరిగిన రాక్షస పాలనకు మధ్య వ్యత్యాసం ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే స్థానికులను కోరారు.పార్టీ శ్రేణులు తో కలిసి కరపత్రాలు పంచుతూ నిర్వహించిన ఈ ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సత్య ప్రభ ప్రజల సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి తాను కృషి చేస్తానని ఆమె అన్నారు . ఎన్ డి ఏ కూటమి పాలన ఎలా ఉంది అని ఎమ్మెల్యే వారిని అడిగినప్పుడు స్థానికులు అద్భుతంగా ఉంది అని, ముఖ్యంగా రోడ్లు బాగున్నాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని సంతోషం వ్యక్తం చేస్తూ థ్యాంక్ యూ సీఎం సార్ థాంక్యూ ఎమ్మెల్యే మేడం అంటూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు ఎన్ డి ఏ శ్రేణులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి లో బీజేపీ ని పటిష్టం చేయండి

ప్రజాభూమి, వేంపల్లె



గ్రామ స్థాయి లో భారతీయ జనతా పార్టీ ని పటిష్టం చేయాలని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తెలిపినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ చెప్పారు. ఈ మేరకు ఆయన బుధవారం విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాధవ్ ను బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె.రామచంద్ర రెడ్డి తో కలసి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజల ప్రయోజనాలను, వికసిత్ భారత్ ను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన చెప్పినట్లు చెప్పారు. అమరావతి అభివృద్దే ఎన్డీయే లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలో ఏడాదిగా సూపరిపాలన జరుగుతోందని చెప్పారు. కూటమి మిత్ర ధర్మాన్ని పాటిస్తూ పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నట్లు చెప్పారు. 11 సంవత్సరాల బీజేపీ పరిపాలనలో ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, వివెన్ పల్లె మండల అధ్యక్షులు తులసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు: తల్లికి వందనం పథకంతో మహిళల్లో ఆనందం

## నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని పులివెందుల నియోజక వర్గం ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ప్రారంభించారు. ఈ సందర్భంగాఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటి పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అనంతమైన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీ లను అన్నిటిని ఒకటి తర్వాత ఒకటి నెరవేర్చుకుం టూ వస్తుందన్నారు. తల్లికి వందనం పథకం తో మహిళలు ఆనంద పడుతున్నారన్నారు. ఆగస్టు 15 ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందుబా టులోకి కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధంచేస్తుంద న్నారు. ప్రజలలో కూటమిపై అపారమైన నమ్మకం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కర్తవ్యబద్ధ సహచారి - కంచర్ల అచ్యుతరావు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




జన్మదినం సందర్భంగా విశాఖ నలుమూలలా సేవా కార్యక్రమాల సందడి

వృద్ధ జర్నలిస్టులకు నెలవారీ పింఛన్లకు ఎంపిక.ఆశ్రమాలకు పళ్ళు పంపిణీ. అభిమానుల ఆవేశాత్మక ఆత్మీయతతన జీవితాన్ని విలేఖరుల సంక్షేమానికి అంకితం చేసిన డా. కంచర్లఅచ్యుతరావు.జన్మదినోత్సవం ఈసారి సామాన్య వేడుకలలా కాకుండా, సమాజ సేవా ఘట్టంగా మారింది. విశాఖ నగరమంతా ఒక ఉత్సవ ప్రాంగణంలా మారింది. అభిమానం, కృతజ్ఞత, మానవీయతుఈ మూడూ కలసి అచ్యుతరావు జన్మదిన వేడుకలను ఒక చారిత్రక ఘట్టంగా నిలిపాయి.ఆరిలోవ నుంచి హైదరాబాద్ వరకు%ౌ% సేవా జ్యోతిఆరిలోవలోని "అమ్మ నాన్న ట్రస్ట్" కు కంచర్ల యువ సేన సభ్యులు వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయగా, "అన్నమ్మ చారిటబుల్ ట్రస్ట్" ఆపరేషన్ కాలనీలో అనాధ పిల్లలకు ఆహార సేవలు అందించాయి. అభాగ్యులకు అండగా నిలవాలనే సంకల్పమే ప్రతి కార్యక్రమానికి ప్రాణంగా మారింది.

స్టైలిష్ యూత్ - దుర్గా నగర్, జనసేన యూత్ %-% ఆరిలోవ, అమ్మ సౌండ్స్ చిన్న - ప్రగతినగర్ యూత్ సమన్వయంలో భారీ కేక్ కటింగ్ వేడుకలు అభిమానుల సమక్షంలో సాగాయి. ప్రతి సంఘం అచ్యుతరావు సేవల పట్ల అభిమానాన్ని వినూత్నంగా వ్యక్తీకరించింది.హైదరాబాద్ %ూూ% ఆఫీసులో విశేష ఘట్టం.హైదరాబాద్లోని %ూూ% క్రియేషన్స్ ఫిలిం ఆఫీస్ లో ప్రముఖుల సమక్షంలో కేక్ కట్ చేసిన అచ్యుతరావు ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. 8 మంది వృద్ధ జర్నలిస్టులకు నెలకు రూ.4,000 చొప్పున, 20 మందికి రూ.2,000 చొప్పున పింఛను అందజేయనున్నట్లు ప్రకటించారు. విలేఖరుల బతుకుల్లో వెలుగు నింపే ఈ సంకల్పానికి బాహాటంగా మెచ్చుకోలు వెల్లువెత్తాయి.

ఆశ్రమాలకు పండ్ల పంపిణీ %-% కళాకారుల కృతజ్ఞతపెద్ద వాల్తేర్ ఆదర్శనగర్ గ్రామ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ వేడుకలో అనేక మంది కళాకారులు పాల్గొన్నారు. డా. అచ్యుతరావు సేవా మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని, వివిధ ఆశ్రమాలలో ఆయన పేరుమీద పండ్లు పంపిణీ చేశారు. సేవలే పుట్టినరోజు అంటే ఇదే అనిపించేలా ఏర్పాట్లు జరిగాయి.

### ఆరిలోవలో ప్రతి వాడలోనూ సేవల మాధుర్యం

ఆరిలోవ పరిధిలోని ప్రతి వాడలోనూ అభిమానులు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేపట్టి, అచ్యుతరావు జన్మదినాన్ని ఓ ఉత్సవంగా మార్చారు. ఆయన సేవా ప్రస్థానానికి అంకితభావంతో అనేక మంది యువత ముందుకు వచ్చారు.

"మన జీవితాల్ని గౌరవించినవారికి ఇది ఒక చిన్న గుర్తు" అచ్యుతరావు. సాధారణంగా జన్మదినం అంటే తనకు అభినందనలు అందుకోవడమే కాదు... మానవత్వానికి అంకితంగా జీవించాలన్న సంకల్పాన్ని పునఃస్థాపించుకునే రోజు" అని అచ్యుతరావు ఈ సందర్భంగా అన్నారు. "వృద్ధ విలేఖరులు ఎన్నో పోరాటాలు చేసి బతికారు. వారి జీవితాల్లోకి వెలుగు రావాలి" అని అన్నారు.

# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని సాగునీరు, డ్రైనేజి వ్యవస్థల ఆధునీకరణకు, డ్రైనేజి బోర్డు పునరుద్ధ రణ

## రాష్ట్ర ప్రభుతాన్ని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం కాకినాడలోని జడ్పి సమావేశ మందిరంలో జరిగింది. జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, నాలుగు జిల్లాల నుండి జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత రాజోలు యంపిపి అధ్యక్షులు కేతా శ్రీనివాసరావు ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటిస్తూ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది.

అనంతర తొలి అజెండాగా వ్యవసాయ శాఖ సమీక్ష చేపట్టగా, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండున్నర నెలలుగా చెల్లింపులు పెండింగ్ ఉన్నాయని, రైతులు ఖరీఫ్ సాగుకు పెట్టుబడి లేక అల్లాడుతున్నారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ అసంతృప్తి ప్రకటించారు. రైతుల సమస్యలు పట్టని రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ వైకాపా ప్రజాప్రతినిధులు అందరూ కొద్ది సేపు సభ నుండి వాక్ అవుట్ చేశారు. వారు తిరిగి వచ్చిన అనంతరం మూడూ జిల్లాల సివిల్ సప్లయిస్ అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి కాకినాడ జిల్లాలో 80 కోట్లు, కోనసీమ జిల్లాలో 189 కోట్లు, తూగోజిల్లాలో 130 కోట్లు చెల్లింపులు పెండింగ్ వివరాలను, సత్వర చెల్లింపుకు చేపట్టిన చర్యలను సభ్యులకు వివరించారు. పిడిఎస్ బియ్యాన్ని చేరువలో ఉన్న ఆలమూరు, రామచంద్ర పురంలలోని గొడౌన్లలలో కాకుండా, ద్వారపూడిలోని ప్రయివేట్ గొడౌన్ లో నిల్వచేయడం వల్ల ప్రజాధనం వృధా అవుతోందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సమావేశం దృష్టికి తెచ్చారు. రైతులు ఖరీఫ్ కు పెట్టుబడి లేక సతమౌతున్న వేళ నీటిపన్ను కడితేనే సిసిఆర్సీ కార్డులు జారీ చేస్తామని వత్తిడి చేయడం సమంజసం కాదని జడ్పిటీసీ సభ్యులు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు ఖరీఫ్ సాగునీటి ప్రణాళికను వివరిస్తూ గోదావరి మూడు డెల్టాల పరిధిలో 10.13 లక్షల ఎకరాలకు జూన్-1 నుండి నీరు విడుదల చేసామని సభ్యులకు వివరించారు. గోదావరి డెల్టాలకు విడుదలచేసినట్లే, మెట్ట ప్రాంతంలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురు మిల్లి ప్రోజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్ట్ లు క్రింద ఉన్న 2 లక్షల ఆయకట్టు కూడా జూన్ 1 నుండే ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీసారు. . అలాగే మిగిలిన మెట్ట ప్రోజెక్టుల నుండి జూలై 15 నుండి నీరు విడుదల చేస్తారన్నారు. ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కాలువలో మానవ విసర్జితాలు కలువకుండా చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. పరిశ్రమల కాలుష్యాలతో తుల్యభాగ నీరు విషతుల్యమౌతోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. సమావేశంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ ఒకప్పుడు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రస్తుతం 305 కోట్ల ఆర్థిక భారంతో అన్ని జిల్లాల కంటే అట్టడగున ఉందని, రుణాల రికరవరీలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించి బ్యాంకు పూర్వవైభవం కల్పించాలని కోరారు. అలాగే బ్యాంకు స్థలంలో ఉన్న దురాక్రమణలను తొలగించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత జడ్పీటీసిలు తెలియజేసిన సమస్యలపై అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ అనంత ఉదయబాస్కర్ కోరారు. సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రజలు ఎదుర్కోంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి ఫలవంతమైన చర్చ జరిగిందని, ఇందుకు సభ్యులు, అధికారులకు జడ్పి చైర్మన్ వేణుగోపాల రావు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చేదువాడలో బిజేపి శ్రేణులు ఇలాంటి ప్రచారం.

## మండల అధ్యక్షులు శివాజీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ.

ప్రజాభూమి,కాజులూరు.




భారతీయ జనతా పార్టీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు కాజులూరు మండల శాఖ మిక్షిత్ భారత్ 2047 ప్రధానమంత్రి 11 సంవత్సరాల అమృతకాలం సేవా సూపర్ పాలన కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలం చేదువాడ గ్రామంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ముద్రించిన కరపత్రాలు ఇంటింటా పంపిణీ చేశారు. ఈమేరకు బుధవారం మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 70 ఏళ్ళు పైబడి వృద్ధులకు అందజేసే ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డును ప్రతి ఒక్కరు తీసుకోవాలని శివాజీ ప్రజలను కోరారు . ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ కింద అర్హులందరికీ ఇళ్ళను కేంద్ర మంజూరు చేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం కో కన్వీనర్ సలాది వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్. వాసంశెట్టి రామకృష్ణ గ్రామ ప్రజలు మహిళామూర్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రావులపాలెం పంచాయితీ లో చెత్త సేకరణ పై ఇంటింటా ప్రచారం

ప్రజా భూమి రావులపాలెం



స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ఇంటింటా చెత్త సేకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న విషయం తెలిసిందే. అందుకనే ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఈ ఇంటింటా తడిపొడి చెత్త సేకరణపై విస్తృతస్థాయి ప్రసారం చేపడుతున్నారు. అందులో భాగంగానే రావులపాలెం గ్రామపంచాయతీ వారు తడి పొడి చెత్త సేకరణకు సంబంధించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి స్వచ్ఛ రావులపాలెం పేరుతో కరపత్రాలు, ఇంటి గోడలకు అంటించే స్టిక్కర్లను తయారు చేయించారు. వాటిని బుధవారం ఆ గ్రామ ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎల్ దుర్గాప్రసాద్ ల ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేసి అవగాహన కల్పించారు. తడి చెత్త అంటే ఏముండాలి పొడి చెత్త ఏముండాలి,ప్రమాదకరమైనవి ఏమిటి అనే విషయాలను ఆ కరపత్రాలలో ముద్రించారు. ఇంటింటికి చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని ఆయా గృహిణిలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,పంచాయతీ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# పేర్రాజు పంతులు కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాభూమి,రామచంద్రపురం.



శ్రీ కృతివేంటి పెర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుదవారం మహిళా విద్యార్థులకు సోషల్ మీడియా మోజులో పడి జీవితాలు ఏ విధంగా పాడు చేసుకుంటున్నారనే విషయం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డా. విహెచ్ రామక్రిష్ణ మాట్లాడుతూ ఆడపిల్లల మీద చాలా దారుణాలు జరుగుతున్నాయని ప్రతీ ఆడపిల్ల బయట జరుగుతున విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,చదువు పట్ల శ్రద్ధ ,తల్లిదండ్రులు పట్ల గౌరవ భావన కలిగి ఉండాలని తెలియజేశారు. రామచంద్రపురం సిఐ ఎం వెంకటనారాయణ ముఖ్యంగా ఆడపిల్లకు చదువు చాలా అవసరం అని,చదువు ద్వారా విజ్ఞానం కలుగుతుందని, మహిళలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు చాలా ఉన్నాయాన్నారు. కావున వాటి మీద శ్రద్ధ తీసుకోవాలని,ఫోన్ సరిగ్గా ఉపయోగించకపోవడం వల్ల అనేక ఇబ్బందులుకు గురి అవుతుంటారు సోషల్ మీడియా వాడే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ రోజు పేపర్ చదవడం ద్వారా ప్రపంచ పరిజ్ఞానంతో పాటు, విజ్ఞానం పెరుగుతుందని తెలియజేశారు. ఎస్ఐ ఎస్ నాగేశ్వర రావు ,గృహ హింసా చట్టం, సైబర్ క్రైమ్ కోసం విద్యార్థులుకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనారు.

# ప్రజాస్వామ్యం కాపాడుకుందాం

## వైసిపి రాష్ట్ర నాయకులు బోత్సాసత్యనారాయణ

ప్రజాభూమి అమలాపురం



కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తు ప్రజాస్వామ్యాన్ని అప్రదిష్ట పాల్జేస్తుందని ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోవలసిన బాధ్యత వైసిపికార్యకర్తలపై వుందని వైసిపి నాయకులు ఉభయ గొదావరి జిల్లాల కోఆర్డినేటర్ బోత్స సత్యనారాయణ అన్నారు. బాబు షూరిటి మోసం గ్యారెంటీ నినాదంతో అమలాపురం లో బుధవారము జరిగిన జిల్లాస్థాయి విస్తృత సమంవేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు సంవత్సరమైనా అమలు జరపలేదన్నారు. ప్జజలను రైతులను మోసం చేస్తు ప్రజాస్వామ్యాన్ని అపహాస పాలు చేసతున్నారని ఆయన దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల లోకి తీసుకు వెళ్లందుకు కార్యక్రమంన్ని రూపొందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమజిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మాజీ మంత్రులు పినిపే విశ్వ రూప్ చెల్లుబోయిన వేణుగోపాల్ చింతా అనురాధ పిల్లి సుబాష్ చంద్ర బోస్ తోట త్రిమూర్తులు విప్పర్తి వేణుగోపాల్ పాముల రాజేశ్వరి గొల్లపల్లి సూర్యరావు పినిపే శ్రీ కాంత్ సంసాని నాని పొన్నాధ సతీష్ గొల్లపల్లి డేవిడ్ రాజు గన్నవరపు శ్రీ నివాసరావు జక్కంపూడి విజయ లక్ష్మి చెల్లుబోయిన శ్రీనివాసరావు వంగా గిరిజాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్టర్డ్ "శ్రీ సువర్ణ వర్తక సంఘాన్ని " ప్రకటించిన అధ్యక్షులు కడియాల శ్రీనివాస్ ..

## నకిలీ వర్తక సంఘం పట్ల వర్తకులు అప్రమత్తంగా వుండాలి .

### కడియాల శ్రీనివాస్ , అధ్యక్షులు ,శ్రీ సువర్ణ వర్తక సంఘం (రిజిస్టర్డ్)

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమండ్రి శ్రీ సువర్ణ వర్తక సంఘం నూతన కమిటీని అధ్యక్షుడుగా ఎన్నిక కాభడిన కడియాల శ్రీనివాస్ నేడు ఒక ప్రకటన ద్వారా తెలియపరిచారు .ఈ మధ్య కాలములో మా రిజిస్టర్డ్ శ్రీ సువర్ణ వర్తక సంఘానికి ఎటువంటి సంబంధం లేని ఒక నకిలీ కమిటి మా సంఘం పేరుతో రహస్య కార్యకలాపాలు సాగిస్తున్నట్టు మా సంఘం దృష్టికి వచ్చింది . ఆ నకిలీ సంఘం వర్తకులను బెదిరింపులకు గురించేస్తున్నట్టుగా మా దృష్టికి వచ్చింది . మార్కట్టులో ఒక తరహా కుట్ర ప్రకారం శాంతి భద్రతల సమస్యలు సృష్టించే విధంగా నకిలీ సంఘం పథకాలు రచిస్తున్నట్టు మాకు తెలిసి ఆ నకిలీ కమిటిపై పోలీస్ పిర్యాదు చేసి యున్నాము . నకిలీ కమిటీకి అండగా నిలిచిన ఒక అధికార పక్షం నేత పిర్యాది దారులమైన మా పైనే ఒక అక్రమ కేసు బనాయించారు . నకిలీ సంఘం పైన, మాపై అక్రమంగా బనాయించిన తప్పుడు కేసు పైన న్యాయస్థానం ద్వారా తగిన గుణపాఠం చెబుతాము అని తెలియచేసుకుంటున్నాము . నకిలీ కమిటి వ్యవస్తాపక రిజిస్టర్ కమిటి సభ్యులను శాశ్వతంగా తొలగిస్తున్నట్టు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నట్టు మాకు తెలిసింది .ఆ మూర్కులు చట్ట పరంగా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని , వర్తకులకు ఏ కష్టం వచ్చినా మా రిజిస్టర్డ్ సంఘం అందుబాటులో వుంటుందని, వర్తకులు నకిలీ సంఘం ఒత్తిళ్లకు, వేధింపులకు భయపడొద్దు అని కోరుతున్నాం .ఈ సందర్బంగా వర్తకులకు పూర్తి భద్రత, భరోసా రిజిస్టర్ సంఘం తోనేనని తెలియచేస్తున్నాము. ఈ మేరకు అధ్యక్షులు కడియాల శ్రీనివాస్ అధికారిక ప్రకటన విడుదల చేసారు ..నూతన కమిటీ వివరాలు గౌరవ అధ్యక్షులు కడియాల వరబాబు,అధ్యక్షులు కడియాల శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు : మరోజు సుబ్బారావు ,శెక్రిటరి గేడి శివ శంకర్ ,సహాయ కార్యదర్శి : లచ్చిరెడ్డి రాజా ,కోశాధికారి : మావూరి శ్రీనివాసరావు కోనేరు. శ్రీనివాసరావు, కోర్నని.శ్రీనివాస్,పప్పల.దుర్గా ప్రసాద్ ,పి. కిరణ్ ,మట్టా వెంకట కృష్ణ ,ప్రజాపత్ రమేష్,ఖండవల్లి పెద్దిరాజు గా ప్రకటిస్తున్నాము . ఈ కమిటి 2 సంవత్సరంలు కొనసాగుతుంది. త్వరలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తున్నట్టుగా ఆయన తెలిపారు .

# సుపరిపాలనలో తొలి అడుగు- ఇది ప్రజా విజయం-ఇంటింట ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సుభాష్

ప్రజాభూమి,రామచంద్రపురం





సుపరిపాలనలో తొలి అడుగు విజయం రాష్ట్ర ప్రజలకు అంకితమని, వారి సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్తు పాలన ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 2వ తేదీ నుంచి ప్రారంభమైన "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని 1,2,3 వార్డులో ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. అలాగే ప్రజాభిప్రాయాలు సేకరించి మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని, కరపత్రాలు పంచుతూ వివరిం చారు. 2014-2019లో అభివృద్ధి, సంక్షేమం రెండూ చేసినా, ప్రజలకు సరిగా చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తు చేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని, చేసిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసు కెళ్తున్నామన్నారు. వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో నవ్యాంధ్రలో రూ. 9.34 లక్షల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం కూటమి ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా, ఇందుకు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చవుతున్నట్లు చెప్పారు. సూపర్ 6 హామీలలో భాగంగాతల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ చేశామని, దీపం -2 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసాకు రూ.250 కోట్లు, 204 అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5 కే నాణ్యమైన భోజనం, అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు, 77 ప్రాజెక్టుల పథకాల పునరుద్ధరణ , రూ. 9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు వంటి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలు రాష్ట్రంపై విష ప్రచారం చేస్తూ, కుల, మతాల పేరిట రెచ్చగొడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారి దీవెనలు తీసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నేతలు వాసంశెట్టి సత్యం, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, జెనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, గరికపాటి సూర్యనారా యణ, నియోజకవర్గ, మండల కన్వీనర్లు, యూనిట్, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కానూరులో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన

### నిడదవోలు-నరసాపురం ప్రధాన రహదారిపై జరుగుతున్న కల్వర్టు పనుల పరిశీలన

### నడిపల్లికోట వెళ్లే రోడ్డుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నిడదవోలు-నరసాపురం ప్రధాన రహదారిపై జరుగుతున్న కల్వర్టు పనులను స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కల్వర్టు పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రయాణీకులు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రజల విజ్ఞప్తి మేరకు కొండాలమ్మ దేవాలయం సమీపంలోని నడిపల్లి నుండి నడిపల్లికోట వెళ్లే రోడ్డు అధ్వాన్న దశకు చేరడంతో తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొంత దూరం ప్రజలతో కలిసి మంత్రి దుర్గేష్ రోడ్డుపై నడిచారు. పనులు శరవేగంగా పూర్తి చేస్తామని, మరికొన్ని రోజులు ప్రయాణికులు సహకరించాలని మంత్రి దుర్గేష్ కోరారు. రహదారుల పనుల్లో నాణ్యత పాటించాల న్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అంతర్గత రహదారులతో పాటు ప్రధాన రహదారులను అభివృద్ధి చేసి చూపించామన్నారు .ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా ఉండాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రజలను కోరారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా రూ.4.32 కోట్లతో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు...

## కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



కొత్తపేట నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం రూ.4.32 కోట్లతో ఈతకోట, ఆత్రేయపురం, రావులపాలెం సబ్ స్టేషన్ ల పరిధిలో వివిధ ట్రాన్స్ఫార్మర్లు, కె వి బ్రేకర్లు, ఎల్ టి లైన్లు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈతకోట సబ్ స్టేషన్ పరిధిలో గల ఈతకోట, దేవరపల్లి, వెదిరేశ్వరం, పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం గ్రామాలకు లో వోల్టేజ్ సమస్య తీర్చటానికి గాను రూ. 1.12 కోట్లతో ప్రస్తుతం వున్న 5 మెగా వాట్ల సామర్థ్యం గల పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యంను 8 మెగావాట్ల ఆంపియర్స్ సామర్థ్యానికి పెంచడం జరిగిందన్నారు. రావులపాడు గ్రామానికి ఇరవై నాలుగు గంటలు నాణ్యమయిన త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయుటకు ఆర్డీఎస్ఎస్ స్కీమ్ లో 1కోటి 50 లక్షల వ్యయంతో రావులపాలెం సబ్ స్టేషన్ లో కొత్త 11 కేవీ బ్రేకర్ ఏర్పాటు చేసి 17 కి.మీ. మేర కొత్త 11 కేవీ %ౘ% ఎల్టీ లైన్లు నిర్మాణం చేసి లో వోల్టేజ్ సమస్య తీర్చటానికి పదకొండు త్రీ ఫేజ్ కొత్త ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .దీనితో రావులపాడు గ్రామంలో పరిశ్రమలు, వాణిజ్య అవసరాలకు విద్యుత్ కొరత ఉండదన్నారు. ఆత్రేయ పురం మండలం లొల్ల, వాడపల్లి,మెర్లపాలెం గ్రామాలలో 24 గంటల నాణ్యమయిన 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేయుటకు ఆర్డీఎస్ఎస్ స్కీమ్ లో 1కోటి 70 లక్షల వ్యయంతో ఆత్రేయపురం సబ్ స్టేషన్ లో కొత్త 11 కేవీ బ్రేకర్ ఏర్పాటు చేసి 19 కి.మీ. మేర కొత్త 11 కేవీ%ౘ% ఎల్టీ లైన్లు నిర్మాణం చేసి లో వోల్టేజ్ సమస్య తీర్చటానికి 3 ఫేజ్ పదమూడు కొత్త ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఆయా గ్రామాల్లో వాణిజ్య అవసరాల నిమిత్తం, త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కోసం అందుబాటులో వున్న ఇండస్ట్రియల్ ఫీడర్ నుండి సరఫరా తీసుకోవలసి వచ్చేదని, ప్రస్తుతం కొత్త లైన్ వేయడం వల్ల త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం ఆయా గ్రామాల్లోనే అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రా పేపర్ మిల్‌లో హైడ్రోజన్ ఫెరాక్సైడ్ లీక్

## -జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్రమత్తమైన జిల్లా ఫ్యాక్టరీస్, అగ్నిమాపక యంత్రాంగం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






బుధవారం ఉదయం 09:19 గంటలకు రాజమహేంద్రవరం ప్రాంతంలోని ఆంధ్రా పేపర్ మిల్ లో హైడ్రోజన్ ఫెరాక్సైడ్ ను తీసుకొచ్చిన జిజె 06 ఏయు - 9440 నంబరు గల వాహనము నుంచి రసాయన లీక్ అయినట్లు సమాచారం అందిందని ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె కృష్ణ మూర్తి లు ఒక ప్రకటనలో తెలియచేసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ సమాచారం మేరకు, రాజమహేంద్రవరం అగ్నిమాపక కేంద్రం నుండి రెండు వాహనాలు మరియు కొవ్వూరు అగ్నిమాపక కేంద్రం నుండి మరో వాహనము, అలాగే ఆంధ్రా పేపర్ మిల్ వారి సొంత అగ్నిమాపక వాహనాలతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని రసాయనాన్ని తక్షణమే డైల్యూట్ చేయడం జరిగిందనీ అధికారులు తెలియ చేయడం జరిగింది. సదరు వాహనంలో మొత్తం 26 టన్నుల హైడ్రోజన్ ఫెరాక్సైడ్ ఉన్నదిగా అంచనా వెయ్యడం జరిగిందన్నారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి అస్వస్థత లేదా హానీ కలగలేదు. పరిసరాల లోని ప్రాంతాల్లో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ప్రాంతీయ అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్, జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి (రాజమహేంద్రవరం) , జిల్లా పరిశ్రమల అధికారి వాణిధర్ రామన్ హాజరై పర్యవేక్షణ చేపట్టారు. అలాగే, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ కె. కృష్ణమూర్తి కూడా ఘటన సమయానికి సంఘటనా స్థలంలో ఉండి పర్యవేక్షణ చేయడం జరిగిందనీ, పరిస్థితి సాధారణ స్థితి కి చేరుకోవడం జరిగింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. సాధారణ స్థితిలోనే రసాయనాన్ని నిర్వీర్యం చేయడం జరిగిందనీ , భయాందోళనలు అవసరం లేదనీ సంబంధిత శాఖల అధికారులు తెలియ చేయడం జరిగింది.

# 2027 నాటికి పోలవరం పూర్తి చేయలేరు గోదావరి బనకచర్ల వృధా ప్రాజెక్టు

## సూపర్ సిక్స్ అమలులో బాబు ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ మాజీ ఎం పి హర్షకుమార్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం.



చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చెబుతున్న విధంగా 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం సాధ్య పడదని మాజీ ఎంపి జివి హర్షకుమార్ పేర్కొన్నారు. స్థానిక రాజీవ్‌గాంధీ కళాశాలలోని సమావేశపు హాలులో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో చేసిన తప్పులే కారణం అన్నారు. డయాఫ్రం వాల్, కాపర్ డ్యామ్‌ల నిర్మాణం విషయంలో చేసిన తప్పిదాల కారణంగానే ప్రాజెక్టు నిర్మాణం జఠిలంగా మారిందన్నారు. ప్రాజెక్టు వద్ద 160 క్యూసెక్కుల షీఫేజ్ వస్తుందని ఆంచనా ఉందని, ఈ నేపథ్యంలో షీఫేజ్‌ను అరికట్టకుండా ప్రాజెక్టు నిర్మాణం ఏవిధంగా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. డయాఫ్రం వాల్‌ను రాతి నేల నుండి 2 మీటర్ల లోతు వరకు పునాది నిర్మించాలని నిపుణులు కమిటీ చెబుతుంతే పోలవరం ప్రాజెక్టు కాంట్రాక్టు సంస్థ మాత్రం అలా చేయనవసరం లేదు, దాని వల్ల ఖర్చు ఎక్కువ అవుతుందని, ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమయం ఎక్కువ పడుతుందంటూ కారణాలు చూపించడం సరికాదన్నారు. డయాఫ్రం వాల్, కాపర్ డ్యామ్‌లు పటిష్టంగా ఉండకపోతే ప్రాజెక్టు ఎలా నిలబడుతుందని ప్రశ్నించారు. పోలవరం పూర్తి చేయకుండా రాయలసీమ ప్రాంతానికి నీరు అందించడానికి గోదావరి%-%బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం సరికాదన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి భారమే తప్ప, ఎటువంటి ఉపయోగం ఉండదన్నారు. ఈ ప్రాజెక్టును ప్రస్తుత అంచనాలు రూ.80వేలు కోట్లు అని, పూర్తి అయ్యే సరికి రూ.8లక్షల కోట్లు అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ఏడాదిలో గోదావరికి వరదలు ఉన్న మూడు నెలల్లో రోజుకు 2 టిఎంసిల నీటిని మాత్రమే పంపులతో తోడుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. 800 అడుగులు ఎత్తుకు నీరు తోడు తీసుకువెళ్ళడం అనేది సరైన నిర్ణయం కాదన్నారు. బనకచర్ల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం తిరస్కరించడాన్ని తాను హర్షిస్తున్నానన్నారు. చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. అమ్మకు వందనం, రైతు భరోసా, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, 18ఏళ్ళు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి వంటి ఏ పథకం ప్రజలకు అందడం లేదన్నారు. సుపరిపాలనకు తొలి అడుగు పేరుతో ప్రజల వద్దకు వెళుతున్న ఎమ్మెల్యేలను ప్రజలను నిలదీయం ఖాయమన్నారు. విలేకరుల సమావేశంలో జివి శ్రీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా రేషన్ దుకాణాలు

**ప్రజాభూమి ఒంటిమిట్ట:**



ప్రజా ప్రయోజనాల లక్ష్యంగా రేషన్ దుకాణాలు పని చేస్తాయని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు రాజు తెలియజేశారు. బుధవారం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో షాపు నెంబర్ 3 రేషన్ దుకాణాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం దోపిడి చేసేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థను అడ్డగోలుగా మార్చి ప్రజలకు ఇబ్బందులు కలిగేలా చేసిందని,ప్రజల సౌకర్యార్థం వారికి అనుకూలం గా ఉండేందుకే మళ్ళీ పాత పద్ధతిలో రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసి ప్రజల్సకి మెరుగైన సేవలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి. ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, బొబ్బిలి రాయుడు, నామాల వెంకటయ్య సుబ్బరాయుడు, నాగమణి రెడ్డి, ఆలూరి వెంకటసుబ్బయ్య, జానపాటి సుబ్బరాయుడు, సాదు శ్రీనివాసులు, ఎంపీ కృష్ణయ్య, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి నాటు వేసే ప్రతి రైతు నారు కొనలు తుంచి నాటు వేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్

**ప్రజాభూమి ఒంటిమిట్ట:**




మండలం పరిధిలోని చెర్లోపల్లి మరియు నడింపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో గౌరవనీయులు జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ సార్ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరి నాటు వేసే ప్రతి రైతు నారు కొనలు తుంచి నాటవలనని తెలియజేయడమైనది దీనివలన కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించవచ్చును అలాగే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ జనుము వేసి దుక్కిలో కలియదుండడం వలన మొక్కకు పోషకాలు అందుతాయని తెలియజేయడమైనది అలాగే ఆఖరి దుక్కిలో ఎకరాకు 20 కేజీల జింక్ సల్ఫేట్ వేసుకొనవలెనని తెలియజేయడమైనది అలాగే విత్తనాలు కొన్ని రైతులు ఆదికృత డీలర్ దగ్గర మాత్రమే కొనుగోలు చేసి రసీదు తీసుకొనవలెనని దళారులను నమ్మి విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలియజేయడమైనది అలా దళారులు దగ్గర కొన్న రైతులకు జవాబుదారీతనం ఉండదని తెలియజేయడమైనది వరి నాటే పొలాల గట్ల పైన కూరగాయల విత్తనాలు నాటుకొని యెడల అదనపు ఆదాయము పొందవచ్చునని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్ గారు ఏఈఓ ప్రభాకర్ రెడ్డి వి ఏ ఏ చంద్రమోహన్, వి హెచ్ ఏ ప్రియదర్శిని, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ కార్యాలయాన్ని ప్రారంభించిన చమర్తి

**ప్రజా భూమి ఒంటిమిట్ట:**



ఒంటిమిట్ట బస్టాండ్ ఎస్బిఐ ఎటిఎం ప్రక్కన ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య ఏర్పాటు చేసిన ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ కార్యాలయాన్ని బుధవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు ప్రారంభించారు ఈ సందర్భంగా చామర్తి మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువుకు సోమశిల బ్యాక్ వాటర్ నుంచి నీటిని సరఫరా చేసే పైప్ లైన్ దెబ్బతినడం వల్ల చెరువుకు మీరు చేయడం లేదన్నారు ఒంటిమిట్ట చెరువును టిటిడిలో తెలియనం చేసి అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రం దేవస్థాన గదులను హిందువులకు కేటాయించాలి

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

**ప్రజాభూమి, చక్రాయపేట**



రాయలసీమ జిల్లాలలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం లో జులై నెల 8 వ తేదీన నిర్వహించు గదుల వేలం పాటలో హిందు మతస్తులు మాత్రమే పాల్గొనాలని, హిందువులకు మాత్రమే గదులను కేటాయించాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డా. దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం గండిక్షేత్రం కు చేరుకుని గండి దేవస్థానం ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య లకు వినతిపత్రం అందజేశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రంలో హిందూయేతరులకు కాకుండా హిందువులకు మాత్రమే గండి దేవస్థాన గదులు కేటాయించాలని ఆయన కోరారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్ ఇంటింటి ప్రచారం

**ప్రజాభూమి పోరుమామిళ్ల :**

కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంవత్సరములో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి బుధవారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ జోరు వర్షంలో ప్రతి ఇంటికి తిరిగి టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ అమ్మ ఒడి ప్రజల్లో సూపర్ సక్సెస్ అయిందని అన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తామన్నారు. మొదటి సంవత్సరం లోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల గుంతలు పడిన రోడ్ల ను అన్నిటిని కూటమి ప్రభుత్వం వస్తానే వాటిని ప్యాచ్ వర్క్ లేసి బాగు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నీటి సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, చెన్ను రమణ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త మాధవరంలో సుపరిపాలన తొలి అడుగు,,,ప్రభుత్వ, సంక్షేమ పథకాలు ప్రజల కోసం

**తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు,,,**
**బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు,,,**
**అడుగడుగున ఆత్మీయ ఆహ్వానాలు,,,**

**ప్రజా భూమి ఒంటిమిట్ట:**

ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం లో మన మంచి ప్రభుత్వం యొక్క సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్ర మాన్ని తెలుగు తమ్ముళ్లు అట్టహాసంగా ప్రారంభించారు. కొత్త మాధవరం లోని సచివాలయం పరిధిలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమాన్ని భారీగా హాజరైన నాయకులు కార్యకర్తల మధ్య ప్రారంభించారు. ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భవిష్యత్తులో ప్రజా సంక్షేమ పాలన ఎలా ఉంటుందో వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి మాట్లాడుతూ దుబారా కంటే ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు, వసతులతో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం అభివృద్ధి కూడా వేగవంతంగా చేస్తున్నామని, ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం వేగంగా ముందుకు వెళుతుందని, ఒక ఏడాదిలో తాము చేసిన పథకాలను సగవురవంగా ప్రజల ముందుకు తీసుకు వచ్చామని, భవిష్యత్తులో అన్ని హామీలతో పాటు అందరి సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా, రాష్ట్రం అభివృద్ధి చెందేలా పాలన ఉంటుందని



అందుకు ప్రజలందరూ సహకరిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, గ్రామ కమిటీ అధ్యక్షులు నామాల వెంకటయ్య,మండల మాజీ ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య, ఆలూరి వెంకటసుబ్బయ్య, గంజి సుబ్బరాయుడు, నాగ ముని రెడ్డి,రోశయ్య, బాలకృష్ణ, గోసంగి అయవారయ్య, జానపాటి సుబ్బరాయుడు, సాదు శ్రీనివాసులు, ఎంపీ కృష్ణయ్య,, శేషయ్య, ప్రవీణ్, జి వెంకటేశ్వర్లు, రాజా,సోమరమణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెయ్యాలి చెల్లికి మళ్లీ పెళ్లి అన్న చందంగా సామాజిక పెన్షన్ల పంపిణీ అన్వర్ ఎద్దేవా

**. ప్రజాభూమి పోరుమామిళ్ల :**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలను ఇచ్చి సూపర్ సిక్స్ పథకాలను బూచిగా చూపించి, నేడు అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన రెండు మూడు హామీలను మాత్రమే నెరవేర్చి పెంచిన సామాజిక పెన్షన్లనే ప్రతినెలా చూపించి చెయ్యాలి చెల్లికి మళ్లీ పెళ్లి అన్న చందంగా కూటమి ప్రభుత్వం వ్యవహార శైలి ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ ఎద్దేవా చేశారు. గత పాలకుల వైఫల్యాలను చూపిస్తూ కేవలం సంక్షేమం మాత్రమే కాదు అభివృద్ధి కూడా దానికి తోడు అవ్వాలని చెబుతున్న కూటమి ప్రభుత్వం, అభివృద్ధిని ఒకే దగ్గర కేంద్రీకృతం చేసి సంక్షేమ పథకాల్లో భాగంగా సామాజిక పెన్షన్ ను అనేకసార్లు చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతుందని సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇచ్చినటువంటి మిగతా హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని! ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని దానికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇదిగో అదిగో అంటూ ఊరిస్తున్న మహిళలకు ఉచిత బస్సు హామీ పథకం, యువతకు నిరుద్యోగ భృతి, 50 సంవత్సరాలకే బీసీలకు పెన్షన్, మహిళలకు నెలకు 1500 రూపాయలు, ప్రతి పేదవానికి మూడు సెంట్లు ఇంటి స్థలం ఇలాంటి అనేక పథకాలను విస్మరించి సామాజిక పెన్షన్లు తాము ఒక్కరమే ఇచ్చామనే విధంగా కూటమి ప్రభుత్వం ప్రతినెలా చూపించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. చెప్పినటువంటి ప్రతి ఒక్క హామీని అతి త్వరలో పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వేగంగా సాగుతున్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ పనులు

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో గరండాల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేస్తున్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ పనులు వేగంగా జరుగుతు న్నాయని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, ఉపాధ్యక్షుడు కంచర్ల సర్వోత్తమ్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం జరుగుతున్న పనులను పరిశీ లించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహానికి 7,50,000 రూపాయలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఇచ్చారన్నారు. దాతల సహకారంతో మిగతా పనులను వేగంగా చేస్తున్నామన్నారు. పనులు పూర్తి అయిన వెంటనే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మాన వేడుకలు



**ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)**

మండలంలోని కోరంగుంటపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, అంగడి నాగేంద్ర కు పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంతి, లక్ష్మీ గౌరి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, రాజే శ్వరరెడ్డి,సురేంద్రనాథ్ రెడ్డి, చైర్మన్ శివకుమార్, వైస్ చైర్మన్ పావని,విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర పాఠశాల లోని 40 మంది విద్యా ర్థుల కు విద్యాసామాగ్రిని అందజేశారు.అలాగే కోవ రంగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూజివీడు లో త్రిబుల్ ఐటీ సీట్ తెచ్చుకొన్న లాస్య ను అభినందిస్తూ బలపనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీ కృష్ణ 5,000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

## గండి అంజన్న ను దర్శించుకున్న ఓ. రాజశేఖర్ రెడ్డి, కెపి. వెంకట రమణ

**ప్రజాభూమి, చక్రాయపేట**



రాయలసీమ జిల్లాలలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాయలసీమ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ఓబుళరెడ్డి రాజశేఖర్ రెడ్డి , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షులు కె పి వెంకట రమణ లు కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు గోపాల్ స్వామి , సాయి స్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గండిక్షేత్రం ఆలయ చరిత్ర గురించి గోపాల్ స్వామి వారికి వివరించారు. వారితో పాటు శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న వారిలో కేపి.హరి, దొంతు సతీష్ , ఉన్నారు.

## త్రిపుల్ ఐటీల మెస్ లను మంచి సంస్థకు అప్పగించాలి

### - మంత్రి లోకేష్ కు, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి వినతి

**ప్రజాభూమి, పులివెందుల**



రాష్ట్రంలోని నాలుగు త్రిపుల్ ఐటీలకు సంబంధించి హాస్టల్ మెస్ లను మంచి సంస్థకు అప్పగించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి కోరారు. ఆ మేరకు బుధవారం ఉండవల్లిలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. నాలుగు త్రిపుల్ ఐటీల్లో వేల మంది విద్యార్థి, విద్యార్థినిలు చదువుతున్నారని, వీరి కున్న మెస్ లలో భోజనానికి సంబంధించి అనేక సందర్భాల్లో సమస్యలు వస్తున్నాయన్నారు. నాణ్యమైన ఆహారం, సరిగా భోజనం పెట్టడం లేదని, నిర్వాహకులు విధ్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఈ విషయంపై విధ్యార్థులు ఆందోళ నకు దిగుతున్నారన్నారు. వీటన్నింటినీ ముగింపు పలకాల్సిన అవసరం ఉందని, భోజన సర ఫరాలో అంకితభావంతో పనిచేస్తున్న అక్షయ పాత్ర స్వచ్ఛంద సంస్థకు లేదా ఇతర ఏదైనా మంచి సంస్థకు అప్పగించాలని మంత్రిని విన్నవించారు. దీని ద్వారా విధ్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే కాకుండా, ఎలాంటి ఆందోళన ఉండవని, అలాగే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు. ఈ విషయంపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్సీ కోరారు.

## సామాన్యుడి నడ్డి విరుస్తున్న కరెంట్ చార్జీలు

### కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాభూమి, పులివెందుల**



విద్యుత్? బిల్లులు ముట్టుకోకుండానే షాక్? కొడుతు న్నాయి అని కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు . ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా విద్యుత్? బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవ డం లేదని ప్రజలు వాపోతున్నారు అన్నారు. అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న రెక్కాడితే గానీ డొక్కాడ ని నిరుపేద కుటుంబలకు కూడా వస్తున్న వేల రూపాయల కరెంటు బిల్లు ఎలా కట్టగలనని ప్రశ్నిం చారు. గతంలో ఎప్పుడూ ఇంత కరెంటు బిల్లు చూడలేదని ఘోరంగా విద్యుత్ ఛార్జీలు పెరిగాయ న్నారు. ఎన్నిసార్లు విద్యుత్ కార్యాలయానికి సంప్రదించినప్పటికీ న్యాయం జరగలేదంటూ సామాన్య ప్రజలు ఆవేదన చెందుతున్నారు అని అన్నారు .ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే వైకాపా లక్ష్యం

### పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి

**ప్రజాభూమి, పులివెందుల**



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్ష తన తాడేపల్లి లో జరిగిన వైసీపీ యువజన విభాగం విస్తృత స్థాయి సమావేశంలో పులివెందు ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి పాల్గొని వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలవడం జరిగింది . బుధవారం పులివెందుల ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువజన విభాగం నాయకులకు కూటమి ప్రభుత్వ వైఫల్యాల ను ప్రజల వద్ద ఎలా ఎండగట్టాలని దిశానిర్దేశం చేసారు అని అన్నారు .విద్యార్థుల సమస్యలపెప్రధానంగా యువతకు విద్యార్థులకు సంబంధించిన ముఖ్యంగా వసతి దీవెన, ఫీజు రీ ఎంబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి వంటి అంశాలపై కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కూటమి ప్రభుత్వ వైఫల్యాల మీద పోరాడుతామని అన్నారు.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్టుపై జగన్మోహన్ రెడ్డికి వివరిస్తున్న కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి ..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లిక్కర్ కేసులో అక్రమ అరెస్టు నిరసనగా, చేపట్టిన కార్యక్రమాలను చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి తాడేపల్లిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి, చంద్రగిరినియోజకవర్గ పరిధిలోనిఆరు మండలాల లో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిభాస్కర్ రెడ్డికి మద్దతుగా,పార్టీ కార్యకర్తలు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టిన వీడియోనుచూపించారు.అలాగే ఎన్నికల నాటినుండి ఇప్పటివరకుతననుగ్రామంలోకి రానివ్వకుండా,టిడిపి నాయకులు అడ్డుకుంటున్నారనివైయస్ జగన్మోహన్ రెడ్డికి వివరించారు.ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని,పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడవలసిన అవసరంలేదని, ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని,వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయనకు తెలియజేసినట్లు తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి రాక సందర్భంగా సభ ఏర్పాట్లను పరిశీలించినజిల్లా కలెక్టర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ 1290 కోట్ల రూపాయలతో ఇంటింటికి పైపులైన్ శంకుస్థాపన మార్కాపురం పట్టణంలో చేయనున్నారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లు ను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా జనసేన నియోజకవర్గ ఇంచార్జి కాశీనాథ్ పర్యవేక్షించారు. మొదటిగా తర్లుపాడు రోడ్ లోని శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవస్థానం దగ్గరలో ఉన్న హెలిపాడ్ ను, పక్కనే ఉన్న సాయి బాలాజీ స్కూల్ ఎదుట సభాస్థలి ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ 1290 కోట్ల రూపాయలతో వెనుకబడిన ఈ ప్రాంతంలో ఇంటింటికి పైప్ లైన్ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఖుషి ఎంతో దాగి ఉందని వారందరికీ ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.4న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ స్కీంను శ్రీఅల్లూరి పోలేరమ్మ దేవస్థానం ఎదుట ఉన్నప్రాంతంలోశంకుస్థాపన చేయనున్నారని దీనికి మార్కాపురం నియోజకవర్గం లోని ప్రజలందరూ తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# అంగన్వాడి సెంటర్లు ఆట,పాట, విద్యకు నిలయాలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఐసిడియస్ ప్రాజెక్టు గజ్జలకొండ సెక్టార్ పరిధిలోగల రాయవరం 1 అంగన్వాడి సెంటర్ నందు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రీ స్కూల్ సందిద్దత కార్యక్రమము అంగన్వాడి టీచర్ విజయ కుమారి ఆధ్వర్యంలో బుధవారం న అట్టహాసంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య హాజరై పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించడం జరిగింది..ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం సుబ్బయ్య మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు ఆట,పాటలతో పాటు విద్యను చెప్పడం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కె విజయ కుమారి, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# పవన్ కళ్యాణ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

## జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్. ఇమ్మడి కాశీనాథ్

ప్రజాభూమి,మార్కాపురం,




మార్కాపురం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటనను జయప్రదం చేయాలని జనసేన పార్టీ మార్కాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా వారు మాటా డుతూ ఉదయం 10:45 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి మార్కాపురం పట్టణ పోలేరమ్మ తల్లి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారన్నారు.ఉదయం 10:45 గంటలకు హెలిప్యాడ్ నుండి రోడ్ మార్గంలో సాయి బాలాజి స్కూల్ ఎదురుగా సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు..ఉదయం 11:15 గంటల నుండి 11:25 గంటల వరకు ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి త్రాగునీటి సరఫరా ప్రాజెక్ట్ కు జల్ జీవన్ మిషన్ ద్వారా 1290 కోట్ల రూపాయలు మంజూరైన సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారన్నారుమధ్యాహ్నం 11:25 గంటల నుండి 12:45 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు..మధ్యాహ్నం 01:30 గంటల నుంచి 01:35 గంటలకు సభా ప్రాంగణం నుండి రోడ్డు మార్గంలో హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.మధ్యాహ్నం 01:40 గంటలకు హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ ద్వారా గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరుతన్నారు.. కూటమి నాయకులు, నాయకులు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలనీ జనసేన నియోజకవర్గ ఇన్చార్జ ఇమ్మడి కాశీనాథ్ తెలిపారు.

# శ్రీ వారాహి దేవి అమ్మవారికి సారే సమర్పించిన మేకల తిరుమలరెడ్డి దంపతులు

ప్రజా భూమి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట వద్ద వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు బుధవారం శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు.మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు శ్రీ లఘు వారాహీ దేవి (ఉన్మత్త భైరవి) మంత్ర హెూమాలు నిర్వహించారు. రాయలచెరువు గ్రామస్తులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి దంపతులు గ్రామ మహిళలతో కలిసి వందలాదిమందిగా తరలివచ్చి అమ్మవారికి సారె సమర్పించారు మరియు శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన వాసవి కన్యకా పరమేశ్వరి మహిళా మండలి సభ్యులు అమ్మవారికి సారె సమర్పణ చేశారు.సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ పాతాళ శ్వేత వారాహీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు.ఏడవ రోజు సుమారు 10.000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం తనకు రెండు కళ్ళు..ఎమ్మెల్యే పులివర్తి నాని..

## మనది మంచి ప్రభుత్వం ప్రజలు ఆశీర్వదించండి..

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుపతి)





సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చంద్రగిరి నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైంది. ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కలసి బుధవారం ఈ కార్యక్రమాన్ని తిరుపతి రూరల్ మంగళం లో ప్రారంభించారు. ముందుగా మంగళంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుమల నగర్ పంచాయతీ తుడా క్వార్టర్స్ నందు 27 లక్షల రూపాయలతో నూతనంగా వేసిన సి సి రోడ్డును ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలు చంద్రగిరి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల వివరాలతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేసే గత పాలనకు ప్రస్తుత పాలనకు ఉన్న తేడాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఏడాది పాలనలోని ప్రజలకు మార్పు చూపించామన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో అన్నిటిని అమలు చేస్తున్నామన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అనేక మార్పులను తీసుకువచ్చామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరితోందని ఎలాంటి దౌర్జన్యాలు, రౌడీయిజం లేకుండా ప్రజల ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతుకు కౌలు పత్రం తప్పనిసరి

## వ్యవసాయ సంచాలకులు. బాలాజీ నాయక్ మరియు ఏవో బుజ్జి బాయ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం లోని శివరాంపురం, కొండేపల్లి గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ మాట్లాడుతూ కౌలుకు సాగు చేసేటువంటి రైతు సోదరులు వీఆర్వో ని సంప్రదించి కౌలు పత్రం తీసుకోవలెను. అదేవిధంగా కౌలు పత్రం తీసుకోవడం వలన కౌలు రైతులు పంట నమోదు అతివృష్టి అనావృష్టి సమయంలో పంట నష్టపరిహారం మరియు సబ్సిడీ ద్వారా విత్తనాలను పొందడానికి పండించిన పంటను మద్దతు ధరకు అమ్ముకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు . పచ్చి రొట్టె ఎరువులు అనగా జనుము, జీలుగులు, పిల్లి పెసర వంటివి సాగు చేయడం వలన నేల సారానికి, స్వభావానికి, పంట దిగుబడికి మేలు చేస్తుందని తెలిపారు. అదేవిధంగా పచ్చి రొట్టె పంటలను ప్రధాన పంట వేసే ముందు లేదా ప్రధాన పంటతో పాటు వేసి ఆ తరువాత వాటిని నేలలో కలిపి వేయడం వలన రైతుకు సహజ సిద్ధమైన ఎరువుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులు వేసినటువంటి పంటను బట్టి సంబదిత పత్రాలతో సిఎస్సి కేంద్రాలలో పంటల బీమా పథకం కింద వరి 860, కంది 430, ఎండుమిరప 4500, మినుము 205 ఎకరానికి ప్రీమియం చెల్లించి పంటల బీమా పథకం కింద పేరు ను నమోదు చేయించుకోవలెను అని రైతు సోదరులకు తెలపడం జరిగింది. రైతు సోదరులందరూ వాణిజ్య పంటల సాగుని తగ్గించి మెట్ట పంటలైన కంది,మినుము, పెసర ,జొన్న ,కొర్ర వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ హార్టి కల్చర్ ఆఫీసర్ రమేష్ ఆయా గ్రామాల సర్పంచులు, వి ఎ ఎ లు హైమావతి, ఖైరుంబీ, వెటర్నరీ అసిస్టెంట్లు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సూపపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మేకల తిరుమలరెడ్డి

ప్రజాభూమి, రామచంద్రపురం



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సూచనల మేరకు బుధవారం రామచంద్రపురం మండలం రావిళ్ళవారిపల్లి పంచాయితీ బ్రాహ్మణ కాలవ ఏ ఏ డబ్ల్యు నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏడాదిపాలనలో ప్రజలకు అందించిన తల్లికి వందనం, దీపం పథకం సంక్షేమ పథకాలను సాధించిన విజయాలను వివరించారు. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని నియోజకవర్గంలో మరియు మండలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. మండలంలో మూడు కోట్ల 50 లక్షలతో గ్రామాలలో సిమెంట్ రోడ్లు . గుండోడు కనుమ రోడ్డును మూడున్నర కోట్ల రూపాయలతో నూతన రోడ్డు మార్గం వేయడం మండలంలోని మహిళలకు 10 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు ,. రైతులకు 50% సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు పంపిణీ చేసిన విషయాన్ని తెలియపరిచారు. రాయలచెరువు కట్టపై బస్సు షెల్టర్, ఫిష్ మార్కెట్ నిర్మాణం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ధైర్యంగా వుండండి.. మీ కుటుంబానికి అండగా వుంటాం..!

## అజయ్ కుటుంబంపై దాడికి చేసిన వారిని అరెస్టు చేయాలి

## - ఏకపక్షంగా వ్యవహరించే పోలీసులపై ప్రయివేటు కేసులు

## - అజయ్ కుటుంబానికి చెవిరెడ్డిహర్షిత్‌రెడ్డిభరోసా..

ప్రజా భూమి,చంద్రగిరి:



'మీరు ధైర్యంగా వుండండి.. మీ కుటుంబానికి మేం అండగా వుంటాం.. మీపైన దాడి చేసిన ఎవ్వరినీ వదిలేది లేదు.. పోలీసులు అజయ్ కుటుంబంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి... అలా చేయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే వారిపై ప్రయివేటు కేసులు పెడదాం.. మీ విషయంలో ఎంత వరకైనా పోరాడుతాం.. మీకు పార్టీ అండగా ఉంటుంది.. ఎవ్వరు భయపడవద్దు..' అంటూ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అజయ్ కుటుంబీకులకు భరోసా కల్పించారు.

చంద్రగిరి మండలం వైఎస్ఆర్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షులు అజయ్, అతని కుటుంబంపై టీడీపీ నేతలు దాడులు చేయించి తీవ్రంగా గాయపరచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అజయ్‌కు ఫోన్ చేసి ధైర్యంగా వుండండి.. మీ కుటుంబానికి మేమంతా అండగా వుంటాం.. విజయవాడ నుంచి రాగానే పోలీసుల వద్దకు వెళ్లి దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలని అడుగుదాం... చేయకుంటే ఆందోళనలు చేద్దాం.. అయినా సరే న్యాయం జరగకుంటే న్యాయస్థానంలో ప్రయివేటు కేసులు ఫైల్ చేసి న్యాయపోరాటం చేద్దాం.. మీకు ఏం జరగకుండా జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి , రాష్ట్ర పార్టీ నేతలు అందరూ అండగా నిలబడతారు.. ఎవ్వరికీ భయపడవద్దు.. ధైర్యంగా వుండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం కక్ష కట్టి చెవిరెడ్డి కుటుంబంను అన్ని రకాలుగా వేదిస్తుండటంతో ఆయన విజయవాడ నుంచి బాధిత కుటుంబీకులను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆ వెంటనే కొంత సేపటికి జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి అజయ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

ప్రజాభూమి ,చంద్రగిరి:(తిరుపతి)



ఆంధ్రప్రదేశ్ ఓపెన్‌స్కూల్ సొసైటీ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని తిరుపతి విద్యశాఖాధి కెవియన్ కుమార్ అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా విద్యాశాఖాధికారి చాంబర్ నందు బుధవారం జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలతో అడ్మిషన్ల పక్రియపై అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ముందుగా ప్రవేశ మార్గదర్శకాలతో కూడిన ప్రాస్పెక్టర్స్ ని అందించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కరీల్ అడ్మిషన్ పక్రియలో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసువులు చేయాలని చెప్పారు.అధికారులు అందించిన మార్గదర్శకాలను తప్పక పాటించాలని,లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏ అధ్యయన కేంద్రమైనా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నట్లు పిర్యాదులు వస్త ఆ కేంద్రాన్ని ఇన్యక్టివ్ చేయాలని డైరెక్టర్ ఆదేశించినట్లు వివరించారు. ఓపెన్ స్కూల్ లక్ష్యాన్ని చేరుకోవడంలో అందరి కృషి అవసరమని తెలియజేశారు. అధ్యయన కేంద్రాల పరిధిలో రెగ్యులర్ పది,ఇంటర్మీడియట్ నందు ఫెయిల్ అయి వున్న విద్యార్థుల వివరాలను సేకరించి,వారిని సంప్రదించి ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్ పొందేటట్టు కృషి చేయాలని తెలియజేశారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు కూడా రెగ్యులర్ పాఠశాల సర్టిఫికెట్లతో సమానమైన వన్నరు. అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలు జాతి నిర్మాణంలో భాగస్వ మ్యులన్న సంగతి మరువకూడదని హితవు పలికారు.అడ్మిషన్ల సందర్భంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూడాలని కోరారు. పుస్తకాలు,సర్టిఫికెట్లు అభ్యర్థులకు పోస్టులో పంపుతున్నారని,దీని వలన పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. అడ్మిషన్ల సమయం మరింతగా పెంచాలని అధ్యయణ కర్తలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు.గత విద్య సంవత్సరంకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇంకనూ కొంతమందికి రాలేదని అధికారులకు తెలిపారు.ఓఫెన్ స్కరీల్స్ పరీక్షలు జరిగే సమయం లో ఇతర పోటీ పరీక్షలను నిర్వహించ కుండా చూడాలని కోరారు.సర్టిఫికెట్ల పంపిణీని పూరిశీలించు కోవటానికి సులభతరం చేసామని చెప్పారు.అందరి దృష్టి ఓపెన్ స్కూల్స్ పై ఉన్నదని దానికి తగ్గట్టుగా సమన్వయకర్తలు మసలుకోవాల్సిన అవసరం ఉందన్నారు..రాష్ట్ర ఓపెన్ స్కరీల్స్ సొసైటీ సమన్వయ కర్త నరసింహారావు మాట్లాడుతూ అధ్యయన కేంద్రాల సమన్వకర్తల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిస్కరించటానికి కృషి చేస్తమన్నరు.ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మరియు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్,గురుస్వామి రెడ్డి,తిరుపతి జిల్లా లోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు,జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677